జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన దినపత్రికలో
జన్మదిన శుభాకాంక్షలు ....ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు...
కోర్టు నోటీసులు/పబ్లిక్/ కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనల కోసం
☎ 8886022523,9000621111
9948725373
నెంబర్లలో సంప్రదించగలరు



సంపుటి 16 సంచిక 47 | విశాఖపట్నం | సోమవారం 09 అక్టోబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00




# ఢిల్లీలో పురంధేశ్వరి..

## జనసేనతో ప్రయాణంపై క్లారిటీ !

ఏపీలో పొత్తులపై గమ్మత్తు రాజకీయం నడుస్తోంది. పవన్ చూస్తే టీడీపీతో కలిసి ముందుకు వెళ్తున్నారు. జాయింట్ కమిటీ ఏర్పాటు చేసి.. కార్యాచరణ ప్రకటిస్తున్నారు. కానీ మిత్రపక్షమైన బీజేపీని మాత్రం పట్టించుకోవడం లేదు. ఒకసారి బీజేపీతోనే ఉన్నా అంటారు. ఇంకోసారి టీడీపీ, జనసేనతో కలిసి.. బీజేపీ కలిసి వస్తుందని ఆశిస్తున్నా అంటారు. కానీ బీజేపీ, టీడీపీకి రాజకీయ లింక్ లేదు. పవన్ మాత్రం బీజేపీతో ఉంటూనే సైకిల్‌తో ప్రయాణిస్తున్నారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ఏపీలో ఏయే పార్టీల మధ్య పొత్తు ఉంది. ఏయే పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్తాయనేది పెద్ద కన్ఫ్యూజన్.ముఖ్యంగా పవన్ పొలిటికల్ యాక్షన్‌తో రాష్ట్ర బీజేపీ నేతలు ఆయోమయంలో పడ్డారు. అందుకే పొత్తులపై ఇక తేలాల్సిందే.. లెక్క తేలాల్సిందే.. అంటోంది కమలం పార్టీ. దీనిపై క్లారిటీ తీసుకునేందుకు ఢిల్లీ బాట పట్టారు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పురందేశ్వరి. కొద్ది రోజుల క్రితమే కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన రాష్ట్ర బీజేపీ.. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలతో పాటు జనసేన వైఖరిని అధిష్టానం ముందుకి తీసుకెళ్లారు. దీనిపై బీజేపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది. ఏపీలో రాజకీయ ముఖచిత్రం ఎలా మారబోతుందనేది ఆసక్తిగా మారింది. అయితే ఎన్డీయే కూటమిలో ఉండగా టీడీపీతో జతకట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చింది. బీజేపీతో చర్చించే పవన్ ఈ నిర్ణయం తీసుకున్నారా.. లేక ఇది జనసేన నిర్ణయమా అనే దానిపై పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది.పొత్తు అనేది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదనీ.. బీజేపీ దృష్టికి ఎప్పుడో ఈ విషయాన్ని తీసుకెళ్లా అంటున్నారు జనసేన అధినేత పవన్‌కల్యాణ్. తప్పనిసరి పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందంటున్నారు. వైసీపీని ఓడించడమే తన టార్గెట్ అనీ.. దాని కోసం ఏమైనా చేస్తా అని అంటున్నారాయన. బీజేపీ నేతలు జీ20 కార్యక్రమాల్లో బిజీగా ఉండడం వల్ల తానే లీడ్ తీసుకున్నట్లు చెప్పారు. పైగా తమతో బీజేపీ కలిసి వస్తుందనే ఆశాభావం కూడా ఉందంటున్నారు. అయితే కమలం పార్టీ రాష్ట్ర నేతలు మాత్రం ఈ విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అంటున్నారు. పవన్ తన అభిప్రాయం తాను చెప్పారు. కానీ ఢిల్లీ నుంచి వచ్చే ఆదేశాల ప్రకారమే తాము ముందుకు వెళ్తామంటున్నారు. టీడీపీ, జనసేనతోపాటు లెఫ్ట్ పార్టీలు కూడా కలిసి ఉమ్మడి ఉద్యమాలు చేపట్టాయి.. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనల్లో పాల్గొంటున్నారు 3 పార్టీల నేతలు. లెఫ్ట్ నేతలు కూడా జనసేనతో కలిసిన పరిస్థితుల్లో ఈ కూటమిలో బిజెపి ఉంటుందా.. లేదా.. ఏం జరుగుతుంది అనేది ఉత్కంఠ రేపుతోంది.. వీటిపై చర్చించేందుకే పురంధేశ్వరి ఢిల్లీ వెళ్లారు. ప్రస్తుతానికి పవన్ టెక్నికల్‌గా ఎన్డీఏలో ఉన్నా.. లోకల్‌గా టీడీపీతో కలిసి వెళ్తున్నారు. ఈ కన్ఫ్యూజన్‌కి ఫుల్‌స్టాప్ పెట్టేలా ఇప్పుడు ఢిల్లీలో చర్చలు జరిగే అవకాశం కనిపిస్తోంది. జనసేనతో పొత్తు కొనసాగించడమా.. లేక తెగతెంపులు చేసుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడమా.. అనేది బీజేపీ నిర్ణయం తీసుకోనుంది.

# ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో తొలి తెలుగు తీర్పు..

## హైకోర్టు కొత్త చరిత్రకు శ్రీకారం



Justice K. Manmadha Rao

అమరావతి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చరిత్రలో కీలక పరిణామం చోటుచేసుకుంది. స్థానిక భాషల ప్రాధాన్యత పెరుగుతున్న దృష్ట్యా కోర్టులు కూడా మాతృభాష వైపు అడుగులు వేస్తున్నాయి. తొలిసారిగా తెలుగులో తీర్పు వెలువరించి ఏపీ హైకోర్టు కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. రెండు సివిల్ కేసులకు సంబంధించి విచారణ చేపట్టిన జస్టిస్ మన్మథరావు నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించారు. పశ్చిమ గోదావరి, చిత్తూరు జిల్లాలకు సంబంధించిన రెండు సివిల్ కేసుల విచారణ జరిపింది ఏపీ హైకోర్టు. విచారణ అనంతరం తెలుగులో తీర్పు చదివి వినిపించారు న్యాయమూర్తి మన్మథరావు. ఇటీవల క్రింది స్థాయి కోర్టులు స్థానిక భాషల్లో ఆదేశాలు ఇవ్వచ్చొని సుప్రీం సూచించింది. ఈనేపథ్యంలోనే ఇష్టపూర్వకంగా తెలుగులో తీర్పు చదివి వినిపించారు న్యాయమూర్తి. తీర్పుకు సంబంధించిన తెలుగు ఆర్డర్ కాపీని వెబ్ సైట్‌లో పెట్టింది హైకోర్టు. వాస్తవానికి సుప్రీం కోర్టు, హైకోర్టులు తీర్పులను అందరికీ అర్థమయ్యే ఇంగ్లిష్‌లోనే వెలువరించాల్సి ఉంటుంది. సాక్ష్యాధారాలు, ఇతర పత్రాలు స్థానిక భాష లో ఉంటే వాటిని ఇంగ్లిష్‌లోని అనువదించి ధర్మాసనానికి అందించాలి. లేకపోతే సుప్రీం కోర్టు, హైకోర్టుల రిజిస్ట్రీలు పిటిషన్లను స్వీకరించవు. అలాంటిది.. రాష్ట్ర హైకోర్టు చరిత్రలోనే తొలిసారి తెలుగులో తీర్పు చెప్పి, కొత్త చరిత్ర లిఖించారు న్యాయమూర్తి. ఏపీ హైకోర్టు నిర్ణయంపై తెలుగు భాషాభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఆదిత్య ఎల్ 1 కోసం కీలక ఆపరేషన్: ఇస్రో




బెంగళూరు : ఆదిత్య ఎల్1ను సరైన మార్గంలో ఉంచేందుకు కీలక ఆపరేషన్ నిర్వహించినట్లు ఇస్రో ఆదివారం ప్రకటించింది. స్పేస్ క్రాఫ్ట్ లోని ఇంజన్లను 16 సెకన్ల పాటు మండించి ట్రాజెక్టరీ కరెక్షన్ మ్యాన్‌యూవర్ (టిసిఎం) ని నిర్వహించినటు తెలిపింది. సెప్టెంబర్ 19న ప్రదర్శించిన ట్రాన్–లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ (టిఎల్ 1 ) ట్రాక్ చేసిన తర్వాత దాని మార్గాన్ని సరిచేసేందుకు మాన్యువర్ అవసరమని భావించినట్లు ఇస్రో ఎక్స్ (ట్విటర్)లో పేర్కొంది.ఎల్ 1 చుట్టూ ఉన్న హాలో కక్ష్యలో నౌకను ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించిన మార్గంలో నౌకను ఉంచేందుకు టిసిఎం చేపట్టినట్లు తెలిపింది. ఆదిత్య ఎల్ 1 ముందుకు సాగుతోందని, మరికొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ అన్ చేయబడుతుందని ఇస్రో పోస్ట్ చేసింది. అంతరిక్ష నౌక ఆరోగ్యంగా ఉందని.. కీలక గమ్యస్థానానికి చేరుకుంటోందని పేర్కొంది.సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1 సూర్యుడికి, భూమికి మధ్య 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉండే ఎల్ 1 పాయింట్ వద్దకు వెళ్తోంది. ఇప్పటికే 9 లక్షల కిలోమీటర్ల వరకు ఉండే భూమి గురుత్వాకర్షణ శక్తిని నౌక తప్పించుకుని ముందుకెళ్లింది. ఆదిత్య ఎల్ 1 సైంటిఫిక్ డేటాను సేకరించడం కూడా ప్రారంభించింది. ఎస్‌టిఇపిఎస్ (సుప్రా థర్మల్ మరియు ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రోమీటర్) పరికరం యొక్క సెన్సార్‌లు భూమి నుండి 50,000 కి.మీ కంటే ఎక్కువ దూరంలో ఉన్న సుప్రా–థర్మల్ మరియు ఎనర్జిటిక్ అయాన్‌లు మరియు ఎలక్ట్రాన్‌లను కొలవడం ప్రారంభించాయి. ఈ డేటా భూమిచుట్టూ ఉన్న కణాల ప్రవర్తనను విశ్లేషించడంలో సహాయపడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.



## క్రీడాకారులకు సిఎం అభినందనలు

అమరావతి బ్యూరో : బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్‌లో స్వర్ణం గెలుచుకోవడంలో దేశం ఆసియా గేమ్స్‌లో చరిత్ర సృష్టించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశం గర్వపడేలా స్వర్ణం సాధించిన మన రాష్ట్రానికి చెందిన సాత్విక్ సైరాజ్‌తోపాటు దేశం తరఫున పలు క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు సిఎం అభినందనలు తెలిపారు. ఈ మేరకు శనివారం ట్విట్టర్‌లో పోస్టు చేశారు.

# ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య భీకరమైన పోరు..

## 1000 దాటిన మృతుల సంఖ్య



రమల్లా : ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య పోరు భీకరమైంది. ఇప్పటివరకు ఇరుదేశాల్లో మృతుల సంఖ్య 1000ను దాటినట్లు అధికారులు తెలిపారు. 3వేల మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ 'ఆపరేషన్ అల్ అక్సా' పేరుతో తొలుత ఆకస్మిక దాడులు జరిపింది. అనంతరం దీనికి ప్రతీకారంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఏకంగా యుద్ధం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇరు పక్షాల మధ్య ఈ స్థాయిలో భీకర దాడులు జరగడం గత యాభై ఏళ్లలో ఇదే మొదటిసారి. శనివారం తెల్లవారుజామున గాజా సరిహద్దుల నుంచి 5వేల రాకెట్లు, డజన్ల కొద్దీ యుద్ధ విమానాల ద్వారా పాలస్తీనా ఇజ్రాయెల్ నగరాలపై మెరుపు దాడికి దిగింది. భూమి, ఆకాశం, సముద్ర మార్గాల్లో విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో ఇప్పటివరకు 300 మందికి పైగా మరణించారు. 1500 మందికిపైగా గాయపడ్డారు.అనంతరం ఇజ్రాయిల్ చేపట్టిన వైమానిక దాడుల్లో 232 మంది పాలస్తీనియన్లు మరణించారు. మరో 1700 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# ఆఫ్ఘనిస్తాన్‌లో 2,000ను దాటిన భూకంప మృతుల సంఖ్య



ఇస్లామాబాద్ : పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్‌ను వణికించిన బలమైన భూకంపాల వల్ల మృతుల సంఖ్య భారీగా పెరిగినట్లు తాలిబన్ ప్రతినిధి ఆదివారం ప్రకటించారు. మృతుల సంఖ్య 2,000కు చేరుకుందని అన్నారు. పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్‌లో శనివారం 6.3 తీవ్రతతో సంభవించిన భూకంపం, అనంతరం బలమైన ప్రకంపనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో సుమారు 320 మంది మరణించారని, వేలాది మంది గాయపడ్డారని జాతీయ విపత్తు సంస్థ తెలిపింది. హెరాత్ ప్రావిన్స్ జెండా జాన్ జిల్లాలోని నాలుగు గ్రామాలు భూంకంపం దాటికి ప్రభావితమయ్యాయని విపత్తు అధికార ప్రతినిధి మహ్మద్ అబ్దుల్లా జాన్ తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్‌లోని ప్రపంచ ఆరోగ్య సంస్థ క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించేందుకు 12 అంబులెన్స్‌లను ఆ గ్రామాలకు పంపినట్లు పేర్కొన్నారు. హెరాత్‌లో టెలిఫోన్ కనెక్షన్లు తెగిపోయాయని, ప్రభావిత ప్రాంతాల నుండి వివరాలు అందడం లేదని అన్నారు.ఐక్యరాజ్యసమితి అందించిన ప్రాథమిక గణాంకాల ప్రకారం.. 465 ఇళ్లు ధ్వంసం కాగా, మరో 135 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని అన్నారు. భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయారని, సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. దీంతో మృతుల సంఖ్య భారీగాపెరిగే అవకాశం ఉందని ఐరాస, స్థానిక అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది జూన్‌లో ఆఫ్ఘనిస్తాన్‌లో సంభవించిన భయంకరమైన భూకంపంలో దాదాపు 1,000 మంది మరణించారు. దాదాపు 10,000 మంది నిరాశ్రయులయ్యారు.




## షాదీ ఖానా పనులు నిలిచిపోవడానికి వైసీపీ ముస్లీం నాయకులే కారణం: షాదీ ఖానా కమీటి అధ్యక్షుడు అబూ



గుడివాడ : పేద ముస్లీంలు పెళ్ళిలకు అతి తక్కువ ధరకు షాదీ ఖానలో అవకాశం కల్పించి అభివృద్ధి చేస్తుంటే వైసీపీకి చెందిన కొంత మంది నాయకులు పనులు అడ్డుకోవడమే కాకుండ కమీటి సభ్యులపై లేనిపోని అరోపణలు చేయడం హేయమైన చర్య అని షాదీ ఖానా కమీటి అధ్యక్షా, కార్యదర్శిలు మహ్మద్ ఖాసీం(అబూ), షేక్ ఇబ్బ్రహీంలు అన్నారు. ఆదివారం స్ధానిక ముబారక్ సెంటర్‌లోని నైజంపేటలోని ఇబ్బ్రహీం స్వగృహంలో షాదీ ఖాన కమీటి సభ్యులు ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటివల ఒక పత్రికలో షాదీ ఖానా అభివృద్ధిపై వార్త రావడం జరిగిందన్నారు. అయితే కొంత మంది వైసీపీ ముస్లీం నేతలు ఈ విషయంలో కమీటి సభ్యులపై లేనిపోని అరోపణ చేయడం జరిగిందన్నారు. షాదీ ఖానా విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కొన్ని కోట్ల రూపాయిలు తీసుకు వచ్చి ప్రహరి నిర్మాణం. ఎత్తు పెచ్చడం, నూతనం నిర్మించేందుకు రూ 96లక్షలు మజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా నిధులు తీసుకు వచ్చి నిర్మణం చేస్తుంటే కావాలని కొంత మంది నిర్మాణం అడ్డుకోవడం జరిగిందన్నారు. పనులు నిలిచిపోవడంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని, వైసీపీ నాయకుడు దుక్కిపాట శశిభూషణ్ దగ్గరకు వెళ్ళితే ముస్లీం మైనార్టీ మంత్రికి షాదీ ఖానాకు నిధులు విడుదల చేయాలని లేటర్ కూడ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కొంత మంది ఐరన్‌ను దొచుకునే నాయకులు కమీటి సభ్యులపై అరోపణలు చేయడం దారుణమన్నారు. షాదీ ఖాన విషయంలో వైసీపీ మైనార్టీ నాయకుల బహిరంగంగ చర్చకు వస్తే తాము సిద్దంగా ఉ న్నామన్నారు. ఎంపి బాలశౌరి ద్వారా 2కోట్లు నిధులు ఇప్పిస్తే దానికి మా పూర్తి సహకరం ఉంటుందన్నారు. ఇప్పుటికైన షాదీ ఖానా నిర్మాణం పనులు చేయాడానికి ముందుకు రావాలి అంతే కానీ లేని పోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చారించారు. ఈ సమావేశంలో కమీటి సభ్యులు అబ్దూల్ మున్వర్, ఎండి అబ్దూల్ బాషా, అబ్దుల్ నసీమ్, షేక్ మెబీన్ కరీమూల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జననాయక్ కర్పూరి ఠాగూర్ శతజయంతి ఉత్సవం



గుంటూరు జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి : బీహార్ రాష్ట్రంలో సమిస్తిపూర్ జిల్లాలో ప్రస్తుతం కర్పూరి ఠాగూర్ గ్రామంగా పిలువబడే పిటాంజియా గ్రామంలో 1924సం. జనవరి 24లో జన్మించారు. ఈయన నాయీబ్రాహ్మణ సామజిక వర్గం లో నిరుపేద కుటుంబంలో గోకుల్ ఠాగూర్ రాందులరి దేవి లకు పుట్టారు. విద్యార్థి దశలో అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్లో నాయకునిగా ఎదిగారు. క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొని 26నెలలు జైలు జీవితం అనుభవించారు. సామజిక చైతన్యంతో బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేశారు., బీహార్ రాష్ట్రానికి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు.సంపూర్ణమద్య నిషేధం అమలు చేశారు. విద్యావ్యాప్తికి కృషి చేశారు.1978సం లో బి సి లకు విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ కల్పించేందుకు ముంగేరిలాల్ కమిషన్ ను నియమించి వారి సిఫార్సు మేర రిజర్వేషన్స్ అమలు చేశారు. మండల కమీషన్ సిఫార్సులను అమలు చేయుటకు కేంద్రప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చారు. ఓ బి సి నాయకులని ఏకం చేశారు. జనానాయక్ గా పిలుచుకోవడానికి మర్చిపోకుండా బి సి రిజర్వేషన్స్ అభివృద్ధికి కృషి చేశారని ఆయన ఆశయాలను కొనసాగించాడానికి నేటికీ అవసరమని పి వి రమణయ్య మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి గా రఘు ఠాగూర్, పూజ్యశ్రీ శ్రీ సవితానంద నాథ్, మహా స్వామిజి సవితపీట మహాసంస్తాన్, కర్ణాటక వారు, గోపాల్సింగ్, రామారావు ఐ ఎ స్, లక్ష్మణఠాగూర్,నారగోని,శివపూర్ణయ్య, చొల్లంగి వేణుగోపాల్, పప్పు దుర్గా రమేష్, శ్రీమతి రాధాదేవి, కనకరావు,బాబ్జినంద,,. పాల్గొన్నారు . ఈ కార్యక్రమం ఎం. సూర్యనారాయణ, జి ఉమామహేశ్వరరావు, సుందరపల్లి గోపాలకృష్ణ, నవసమాజ్ చారిటబుల్ ఆధ్వర్యంలో మరియు కె దేవప్రసాదరావు జిల్లా ప్రెసిడెంట్, గుంటూరు. ఎ పి రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిపారు.

## ఘన సత్కారం




ఏపీయూడబ్ల్యూజె విజయవాడ అర్బన్ శాఖ మహా సభ ఆదివారం కోలాహలం గా జరిగింది. ఈ సందర్భంగా గడచిన 23 ఏళ్లు గా అటు యూనియన్ ఇటు ప్రెస్ క్లబ్ ల లో పలు హెూదాలలో విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు కు ఘన సత్కారం జరిగింది.

## ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ పాలన స్వర్ణయుగం



చీరాల, అక్టోబర్ 08, ప్రజాపాలన : ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ పాలన స్వర్ణ యుగం అని, వైసిపి పాలన పట్ల సర్వత్రా ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుందని, మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం, మళ్ళీ గతం ఎన్నికల కన్నా అత్యధిక మెజారిటీతో, ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి రావడం ఖాయమన్న ఆత్మవిశ్వాసాన్ని, వైసిపి చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్ వ్యక్తం చేశారు. వైఎస్సార్ సిపి చీరాల నియో జక వర్గ ఇన్ఛార్జ్ కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో, చీరాల మండలం సాల్మన్ సెంటర్ సచివాలయ పరిధిలో జరిగిన, గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి, ప్రజల నుండి, విశేష స్పందన లభించింది. ప్రజలతో మమేకమవుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ, వారి సమస్యలను ఇంచార్జి వెంకటేష్ అడిగి తెలుసుకున్నారు. తొలుత వైసిపి ఇన్చార్జి వెంకటేష్ కు స్ధానిక నేతలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైసిపి చీరాల మండల అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణా రెడ్డి, ఎంపీటీసీ గోలి నాగరాజు, మాజీ సర్పంచ్ అడపా ధనలక్ష్మి, మాజీ సర్పంచ్ మానం పద్మ, గుంటూరు వెంకట సుబ్బారావు, గుర్రం బుజ్జి, చిన్ని లీలాధర్, గాంధీ, పెర్లి మనోహర్, గోల సుబ్రమణ్యం, షేక్ అబ్దుల్ కలాం, బాజి, మచ్చ సువార్త, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభా కరరావు, మల్లెల లలితరాజశేఖర్, మించాల సాంబశివరావు, పొత్తూరి సుబ్బయ్య, షేక్ కబీర్, శిఖా సురేష్, కళ్యాణం విజయ్ ప్రకాష్, శిఖా కొల్లి వెంకటేశ్వర్లు, షేక్ సుభాని, ఆవుల అశోక్, కట్టా గంగయ్య, ఏపీఎం సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ కన్వీ నర్లు, గృహసారథులు, డిఆర్‌డిఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అరాచక పాలనకు చరమ గీతం తప్పదు



వేటపాలెం, అక్టోబర్ 08, ప్రజాపాలన : వైసిపి అరాచక పాలన కు చరమ గీతం తప్పదని, కడిగిన ముత్యంలా, టిడిపి అధినేత చంద్రబాబు రావటం ఖాయమని, రాబోయే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమేయటం తధ్యమని, తెలుగు యువత వేటపాలెం మండల అధ్యక్షులు వెంగళ భరత్ బాబు అన్నారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం మండలం, దేశాయిపేట పంచాయతీ విఘ్నేశ్వర కాలనీలో, టీడీపీ యువ నేత లోకేష్ బాబు పిలుపుమేరకు, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ, వెంగళ భరత్ బాబు ఆధ్వర్యంలో, నిర్వహించి న కాంతితో క్రాంతి కార్యక్రమానికి విశేషస్పందన లభించింది. ఈ సందర్భంగా టిడిపి మండల యువత అధ్యక్షులు భరత్ బాబు మాట్లాడుతూ, కాంతితో క్రాంతి నింపి, వైసిపి అంధకార పాలన నుండి ప్రజలను విముక్తి చేయటం కోసమే, కాంతితో క్రాంతి కార్యక్రమాన్ని చేపట్టడం జరి గిందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ, వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడతామని ప్రజలు, పెద్ద సంఖ్యలో యువకులు, కార్యక్రమానికి మద్దతు పలకడం విశేషం. కార్యక్రమంలో వేటపాలెం మండలం తెలుగు యువత అధ్యక్షులు వెంగళ భరత్ బాబు తో పాటు, మాచర్ల సాంబశివరావు, ఓలుకుల అయ్యప్ప, చెన్నంశెట్టి దుర్గా ప్రసాద్, పేరిశెట్ల శ్రీహరి, గుత్తి వెంకట సుబ్బారావు, పెద్ద సంఖ్య లో తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్మషం లేని మంచి నాయకుడు కోండ్రు బాబ్జి



చీరాల, అక్టోబర్ 08, ప్రజాపాలన : పదిమందికి మంచి చేయాలనే తపన ఉన్న, కల్మషం లేని మంచి నాయకుడు కోండ్రు బాబ్జి అని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. కోలాహలంగా, కనుల పండువగా జరిగిన వైఎస్సార్ సిపి చీరాల పట్ట ణం-1 అధ్యక్షులుగా, నూతనంగా ఎన్నికైన కోండ్రు బాబ్జీ ఆత్మీయ సన్మానకార్యక్రమానికి, ముఖ్య అతిథిగా వైఎస్సార్ సిపి చీరాల నియోజక వర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వెంకటేష్ మాట్లాడుతూ, సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని, రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించేలా, పార్టీని క్షేత్రస్థాయి నుండి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జి లను, భారీ గజమాలతో వైసిపి నాయకులు, అభిమానులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనంశ్రీనివాసరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు నల్లబోతుల రాజ్‌కుమార్, గొట్టిపాటి ఎబినేజరు, బత్తుల అనిల్, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, పొత్తూరి సుబయ్య, యాతంమేరీబాబు, శిఖా సురేష్, కోలా శివ, సల్లూరి అనిల్, షేక్ రియాజ్, కళ్యాణం విజయ్ ప్రకాష్, తలకాయల సుధీర్, పులిపా టి భూషణం, వాసిమల్ల రత్నం, బొల్లాపల్లి అనిల్, హచ్ రమేష్, జంగా ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఉచిత కంటి, గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన




చీరాల, అక్టోబర్ 08, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, రోటరీ సామాజిక భవనం నందు, ఒంగోలు స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్, చైతన్య కార్డియాక్ సెంటర్ వారి సహకారంతో, నిర్వహించిన ఉచిత కంటి, గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డా.బి.నాగ మాధురి, డా.బి.ఎం.వి.కృష్ణ చైతన్య, డాక్టర్ల బృంద పర్యవేక్షణలో,110 మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులను అంద జేశారు. కంటి చత్వారం( సైట్), కంటి శుక్ల పరీక్ష, నీటికాసుల పరీక్షలు, గుండెకు సంబంధించి బి.పి. పరీక్ష, ఈసీజీ పరీక్షలను ఉచితంగా చేశారు. ప్రాబ్లం వున్న వారు ఒంగోలు హాస్పిటల్ కి వస్తే, అత్యాధునిక పరికరాలతో ట్రీట్మెంట్ యిచ్చి, ఫీజ్‌లో 30 శాతం రాయితీ యిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు, జర్నలిస్టులకు, ఈ హెచ్ ఎస్ అండ్ డబ్ల్యూ హెచ్ ఎస్ (హెల్త్ కార్డు) ద్వారా, ఉచిత కంటి వైద్యం చేయబడునని, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సౌకర్యం ఉందని తెలియజేశారు. అనారోగ్య సమస్యలు రాకుండా, తీసుకోవలసిన జాగ్రత్త లపై వైద్యులు, ప్రజలకు అవగాహన కల్పించారు. పెద్ద సంఖ్యలో హాజరైన రోగులు, వారి సహాయకులకు, ఎటువంటి ఇబ్బంది లేకుండా, రోటరీ క్లబ్ వారు తగిన ఏర్పాట్లు చేశారు. ఉచిత వైద్య సేవలు అందించిన వైద్యులు, వైద్యసిబ్బందికి, రోటరీ తరుపున మెమొంటోలు అందిం చి, శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, కోశాధికారి పోలుదాసు రామకృష్ణ, జి.వై.ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ డి.వి.సురేష్, యం.వి.రామారావు, వలివేటి మురళీకృష్ణ, డా. బాబూరావు, లక్ష్మి ప్రతాప్, చిన్ని లీలాధరరావు, పూర్ణచంద్రరావు, హరినారాయణ, మోహనరావు, రోటరీ సభ్యులు, డాక్టర్ల బృందం, హాస్పటల్ స్టాఫ్, రోగులు, పాల్గొన్నారు.

## శిలువ వేసుకున్న మాజీ ఎమ్మెల్యే శివ




ఉండి, అక్టోబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి): తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమించారని ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని పేర్కొంటూ ఆయన అరెస్టును నిరసస్తూ ఆదివారం ఉండి మాజీ శాసనసభ్యులు వేటూరి వెంకట శివరామరాజు నియోజకవర్గ కేంద్రం ఉండిలో శిలువ వేసుకున్నారు. నల్లని వస్త్రాలు, తలపాగా ధరించి చేతులు, కాళ్ళను గొలుసులతో బంధించుకొని శిలువ వేసుకొని శివరామరాజు వినూత్నమైన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడు రాజధానుల పేరుతో అమరావతిని సర్వనాశనం చేశారని విమర్శించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును గంగలో కలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫైబర్ గ్రిడ్డుతో యువతకు ఉచితంగా వైఫై వంటి సౌకర్యాలను చంద్ర బాబు కల్పించారని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపాలని చూస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు నిజాయితీపరుడని ఆయన నిర్దోషిగా బయటకు వస్తారని అన్నారు. శివరామరాజు శిలువ వేసుకుని నిరాహార దీక్ష చేస్తున్నారని తెలుసుకున్న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు.. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారంచేడు బాధిత కుటుంబాలకు న్యాయంచేయాలని ఎమ్మెల్యే కి వినతి



చీరాల, అక్టోబర్ 08, ప్రజాపాలన : కారంచేడు బాధితులకు ప్రభుత్వం అందించిన, 62.06 ఎకరాల భూములకు రక్షణ కల్పించి, విజయ నగర్ కాలనీ బాధిత కుటుంబాలకు, సమానంగా భూమిని పంచాలని, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తిని కలిసి కారంచేడు బాధిత కుటుంబాల సభ్యులు వినతి పత్రం అందజేశారు. దళితుల భూములపై కన్నేసిన ఇసుక మాఫియా, దళారులు కొందరు, కాలనీ పెద్దల ను, తమదైన శైలిలో మచ్చిక చేసుకుని, చేతులు తడుపుతూ, అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతూ కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. తమ భూముల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాలను నిలిపివేసి, స్వయంకృషి ప్రాజెక్టు కింద, విజయనగర కాలనీ బాధితులకు, ప్రభుత్వం కేటా యించిన భూములను, బాధిత కుటుంబాలకు పంపిణీ చేయాలని కోరారు.అక్కడి భూములను కొంతమంది ఆక్రమించి, దొంగ పట్టాలు పుట్టిం చారని, వీటిపై ఎంక్వయిరీ చేసి, నిజమైన బాధితులకు భూమిని పంపిణీ చేయాలని వారు కోరారు.అనంతరం కాలనీ భూములకు సంబంధిం చిన పలు పత్రాలను, సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ పెద్ద తేళ్ళ దేవదానం, విజయనగర్ కాలనీ బాధిత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్వర్యంలో 26వ రోజు కళ్ళకు గంతలు కట్టుకుని రిలే నిరహార దీక్షలు




గుడివాడ : టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడుకు న్యాయదేవత కళ్ళు తెరచి న్యాయం చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో స్ధానిక టిడిపి కార్యాలయంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 26వ రోజు రూరల్ మండల నాయకులు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్మాసిరావు, సర్పంచ్ కాకరాల సురేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం అడ్డు పెట్టుకుని కొంత మంది న్యాయవాదులతో అక్రమంగా లేని పోని సృష్టించి కేసును సాగదీస్తునరన్నారు. న్యాయదేవత కళ్ళ తేరచి న్యాయం వైపు చూసి చంద్రబాబును మచ్చలేని నాయకుడిగా విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకలు పొట్లూరి వెంకటకృష్ణారావు, షేక్ జానీ షరీఫ్, నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, పొట్లూరి రమాదేవి, శొంటి నాగేశ్వరరావు, కర్రి వెంకటగిరి, చీకటి శేషగిరి, రేమల్లె రజనీకాంత్, తేరా మార్కరాజు, జోగి సాంబశివరావు, సమ్మెట బ్రహ్మాజీ, దొండపాటి మహేష్, కైలా కాళిదాసు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అవినీతి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్రంలో అవినీతిపరులు రాజ్యమేలుతున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు.చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు ఆదివారానికి 26వ రోజుకు చేరాయి.దీక్షలో పట్టణ క్లస్టర్ ఇన్-ఛార్జ్ కొప్పూరి బాబు సారధ్యంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చంద్రబాబును వేధించాలని లక్షల కోట్ల అవినీతి చక్రవర్తి అయిన జగన్ చూస్తున్నారని,అది ఎప్పటికి సాధ్యంకాదన్నారు.పార్టీలకతీతంగా దేశ,విదేశాలలోని వారు బాబుకు కోసం నేను సైతం అంటున్నార న్నారని చెప్పారు.వైసీపీ పతనం ప్రారంభమయిందన్నారు.ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌ను గద్దె దింపేందుకు ఎదురు చూస్తున్నారన్నారు.అన్ని వర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందుల పరిష్కారానికి చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవటమే మార్గమన్నారు.అరాచక పాలన సాగిస్తున్న వైసీపీకి గుణపాఠం చెప్పకపోతే భవిష్యత్ తరాలు అంధకారంలోకి కూరుకుపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి వెంకట నరసయ్య,చేకూరి సాంబశివరావు,కొట్ట కిరణ్,కుమ్మేత కోటిరెడ్డి,పామిడి జగన్నాథం,ఇండ్లమూరి రామారావు,కొల్లి బ్రహ్మయ్య,వాసిరెడ్డి రవి,మన్నన్ షరీఫ్,పులిమి వెంకట రామిరెడ్డి,కుంపటి రవి,ఆడుసుమల్లి అప్పారావు,కోట హనుమప్రసాద్,కొల్లిపక చంద్రశేఖర్,అబ్దుల్ గఫార్,పోత్తూరి శివప్రసాద్,పోత్తూరి శ్రీనివాసరావు,నరహరి,కొల్లి నరసింహారావు,వనమా పవన్,నాగవరపు పోలయ్య,అత్తలూరి సాంబశివరావు,పత్తిపాటి పుల్లయ్య,తాతరావు,మోదుగుల సుబ్బారావు,షేక్ శంషార్,విష్ణు,ఆవుల సుబ్బారావు,మూలమూరి శ్రీనివాసరావు,అల్లాబక్షు,బారీ,జాన్ సైదా,శనివారపు శివ,నాగూర్,తిరుమలకొండ నరసింహారావు,గిద్దల వెంకటేశ్వర్లు,చుక్కపల్లి చంద్రిమౌళి,శాఖమూరి నరసింహారావు,అద్దేపల్లి ఆదినారాయణ,ఏ వి ఆర్,బచ్చులా నరసింహారావు,వేముల పండు,గసి ప్రసాద్,గడిపార్తి సురేష్,కూరపాటి శ్రీనివాసరావు, అనంతరామయ్య,అబ్బూరి శ్రీనివాసరావు,మీరవాలి,మొహ్మద్ రఫీ,రహమాన్,మాబు,సుభాని,సూర్యనారాయణ,నల్లపాటి చిన్నబ్బాయి,చికలి మస్తాన్,మస్తాన్ వలి,ఖలీల్,సయ్యద్ బాషా,జల్లపల్లి శేషమ్మ,కనుమూరి రాజ్యలక్ష్మి, మొుగలిపువ్వు నాగలక్ష్మి, శారదా, వాణికుంటసైదమ్మా,రంగమ్మ,అమీరున్ తదితరులు పాల్గొన్నారు.బి

## నాయకర్ కు జనసేన నేతల అభినందనలు



నరసాపురం, అక్టోబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి): జనసేన -తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యునిగా నియమించబడిన బొమ్మిడి నాయకర్ కు పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు అభినందనలు తెలియజేశారు. జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన -తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యునిగా నియమించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు బొమ్మిడి నాయకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## కడప ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల సిఐ చిరంజీవి మెరుపు దాడి




కడప (ప్రజా పాలన ప్రతినిధి)ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల సిఐ చిరంజీవి మెరుపు దాడి కలసపాడు జనం కోసం. పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని మూడు స్టేషన్ల ఎస్ఐలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి కడప ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు లాడ్జిలు డాబాలు తదితర వాటిల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు ముఖ్యంగా ఆదివారం జరుగుతున్నటువంటి ఆస్ట్రేలియా ఇండియా మ్యాచ్పై పై క్రికెట్ బెట్టింగు మరియు మందు తదితర వాటిపై గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది లాడ్జి లోని బసచేసిన వారి వివరాలను సేకరించి రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు వారు ఎవరైనా వస్తే సమాచారం ఇవ్వాలని అంతేకాకుండా అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారికి తెలియజేశారు ఈ దాడుల్లో కలసపాడు ఎస్ఐ నాగ మురళి పోరుమామిళ్ల ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి కాశినాయన ఎస్ఐ హరి ప్రసాద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గడప గడప కార్యక్రమానికి హాజరైన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ఏర్పేడు ప్రజాపాలన న్యూస్.ఏర్పేడు మండలం మన్న సముద్రం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు గడప గడప కార్యక్రమానికి హాజరైన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు తిరుపతి ఎంపీ గురుమూర్తి కి ఘన స్వాగతం పలికిన సర్పంచ్ తాళ్లపాక వనజ. ఎమ్మెల్యే ప్రజల యొక్క సంక్షేమలను అడిగి తెలుసుకుని జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు మరియు సంక్షేమ పథకాలు ఇంకా మిగిలి ఉన్న ఎవరైనా పేదలకు అందజేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో, జడ్పిటిసి, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తాళ్లపాక నాగార్జున రెడ్డి, ఎంపీపీ, ఎంపీటీసీలు, ఏర్పేడు మండల సర్పంచులు, వాలంటీర్లు, వార్డు మెంబర్లు మరియు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నల్లపాటి ఆధ్వర్యంలో... క్రాంతి తో కాంతి కొవ్వొత్తుల ర్యాలీ




పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపాటి రాము ఆధ్వర్యంలో వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు, క్రాంతి తో కాంతి అనే నినాదంతో స్థానిక ఎన్జీవో కాలనీలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో బాబుపై అవినీతి ఆధారాలు లేనప్పటికీ అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు రిమాండ్ పేరుతో బాబును పలు వేధింపులు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు, అధికారం అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని విమర్శించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ప్రభుత్వంలో వెనుక బడ్డ ముస్లింల జీవన విధానాన్ని మెరుగు పరుస్తాం: బొర్రా




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: మీరు కోరుకున్న మార్పు కోసం జనసేన పార్టీని నమ్మండి.జనసేన పార్టీ మ్యానిఫెస్టోలో సచార్ కమిటీ సూచనలు పరిగణలోకి తీసుకుంటాం.5వ తరగతి వరకు ఉర్దూలో చదువుకోవడం మీ హక్కు. బాధ్యతగల ప్రభుత్వంగా ముస్లిం మైనారిటీ సోదరుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి.ఈ ప్రభుత్వంలో అవినీతి, కబ్జాలు పెరిగిపోయాయి. ముఖ్యమంత్రి తన కోసం రూల్స్ మొత్తం ఇష్టానుసారం మార్చేశాడు జగన్ రెడ్డి. వైసీపీ ప్రభుత్వం ముస్లిం సోదరుల హక్కులు కాలరాస్తోంది. పింఛన్లు ఎత్తేశారు, శ్మశానాలు ఆక్రమించేశారు. ప్రతి మున్సిపాలిటీలో ఉర్దూ పాఠశాల ఉండేది,అవీ కనబడడం లేదు.రేపు జనసేన అధికారంలోకి వస్తే ప్రజా ప్రభుత్వంలో ఇంకెంత అండగా ఉంటుందో ఆలోచించండి. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఉర్దూ మీడియంను మళ్లీ తీసుకొస్తాం.రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం ప్రతినిధులకు ఇఫ్తార్ ఇవ్వడంతో పాటు ఇస్లాం విద్య, ధార్మిక సంస్థల అభివృద్ధికి రూ.25 లక్షలు విరాళం పవన్ కళ్యాణ్ ఇచ్చారు.గత ఎన్నికల్లో ముస్లింలు వైసీపీని పూర్తిగా నమ్మారు.. మద్దతు ఇచ్చారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా, ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటామని,ముస్లింల భద్రత, గౌరవానికి ఏ మాత్రం భంగం వాటిల్లకుండా జనసేన పార్టీ చూసుకుంటుందని బొర్రా అప్పారావు అన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యదర్శి సయ్యద్ జిలాని, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిశెట్టి సాంబశివరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఖాసిం సైదా, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల సలీం, నరసరావుపేట నియోజకవర్గ ప్రతినిధి షేక్ అద్రుఫ్, సత్తెనపల్లి ఏదో వార్డ్ కౌన్సిలర్ రంగశెట్టి సమన్, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బత్తుల కేశవసత్తెనపల్లి మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి, నరసరావుపేట పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, నకరికల్లు మండల ఉపాధ్యక్షుడు షేక్ రఫీ, షేక్ మదర్, షేక్ సైదా, షేక్ బాజీ, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆ నలుగురే జగన్ని ఓడించేది



ఎమ్మిగనూరు ప్రజా పాలన ప్రతినిధి :చంద్రబాబు అరెస్ట్ పై అధికారులతో కలిపి వైస్సార్ నాయకులు లో పదిమంది మాత్రవే మాట్లాడుతున్నారు. 151 మంది ఎమ్మెల్యేలలో చాలామంది ఏమాత్రం స్పందించలేదు. తెలంగాణా ఎన్నికలు కోసం అక్కడి పార్టీలు సానుకూలంగా స్పందించడానికి పోటీపాడుతున్నాయి. జగన్ వ్యూహం చంద్రబాబు కి ఎక్కడలేని ప్రజాధారణను తెచ్చిపెట్టింది. జగన్ పాలనా వైఫల్యం కారణంగానే చంద్రబాబు, లోకేష్ సభలకు లక్షలాది మంది కదలివస్తున్నారు. చంద్రబాబే రాష్ట్రాన్ని రక్షించగలడన్న భావం ప్రజల్లో బలపడిపోయింది. ప్రతి గ్రామం, పట్టణం, వార్డుల్లో “నలుగురు జగన్ తమ్ముళ్లు” తయారయ్యారు.... వీరికి ఎస్సైలు సపోర్ట్ ఇస్తున్నారు. ఈ తమ్ముళ్ల దందాలు, అక్రమాలు, దౌర్జన్య పంచాయితీలకు ప్రజలు విసిగిపోయి భయంలో వున్నారు.ఎమ్మెల్యే లు జగన్ ను కలిసేది కష్టం కాబట్టి ఎమ్మెల్యేలు వారి స్థానిక నియోజకవర్గాలలో వుంటూ అక్కడే ఆదాయవనరులు సృష్టించుకోవడం తో స్థానికంగా చాలాచోట్ల ఎమ్మెల్యేల పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. చాలా కష్టపడి పార్టీని అధికారంలోకి తెచ్చిన జగన్ తన పార్టీ “ నలుగురు తమ్ముళ్ళ “ గ్రామస్థాయి నుండి పార్టీని నాశనం చేసారని ఇప్పటికైనా గ్రహించాలి.. ఇది గ్రహించిన కొందరు వైస్సార్ నాయకులు “ నెక్స్ట్ తెలుగుదేశం అధికారం లోకి వచ్చిన తరువాత మన పరిస్థితి ఏమిటని “ బహిరంగాగేనే మాట్లాడుతున్నారు. అధికారం ఏ పార్టీ చేతిలో వున్నా ప్రజలు స్వేచ్ఛ గా ధైర్యంగా బతకగలిగిన పాలనను పాలకులు అందించాలి. ఇందులో జగన్ విఫలం అయ్యాడు. ప్రజలు ధైర్యంగా స్వేచ్ఛ వుండే పాలనను చంద్రబాబు అందించాలి. అప్పుడే ఆయన్ని జైల్లో పెట్టినప్పుడు ప్రజలు ఆయనపై చూపిన అభిమానానికి ఒక చరిత్ర ఉంటుంది..

## 28వ రోజు కొనసాగిన నిరసన దీక్షలు



నరసాపురం, అక్టోబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 28వ రోజు ఆదివారం పలువురు నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్, పొత్తూరి రామరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, పొన్నాల నాగబాబు, రేవు పద్మారావు, ఆకుల భుజంగరావు, బస్వాని నాగమణి, శృంగారకవి శ్రీనివాసు, వీరా ఆనంద్ కుమార్, పెంద్ర శ్రీనివాస్, తిరుమాని హేమంత్, దేశెట్టి సత్యనారాయణ, నందా రామకృష్ణ, శివ రంగగణేష్, వేగి కుమార్, దొంగ రామకృష్ణ, అచ్చుతరామయ్య, జక్కం కాశి, తిరుమాని గోవిందరాజు, చనగల సింహాచలం, బొమ్మి రాజేశ్వరి, జక్కం దుర్గా నాగేశ్వరరావు, ఏ శ్రీనివాస్ నాయుడు, కె.వి పాపారావు, కుంచె ఈశ్వరరావు, పి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నిజాయితీ గెలుస్తుంది



భీమవరం, అక్టోబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో స్థానిక తెదేపా నేతలతో పాటు సీనియర్ నాయకుడు మద్దుల రాము ఆధ్వర్యంలో 14 వ వార్డు ముత్యంవారితోట మహిళలు పాల్గొన్నారు. నిరాహార దీక్షకు రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శిలు కోళ్ల నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, కృష్ణబలిజ సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు గంట త్రిమూర్తులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా మెంటే పార్ధసారథి మాట్లాడుతూ చంద్రబాబు 40 సంవత్సరాల పాటు మచ్చలేని రాజకీయ జీవితాన్ని ప్రజల మధ్య గడుపుతూ తెలుగు ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించారని చంద్రబాబు నిజాయితీ ఆయనను అక్రమ కేసుల నుండి గెలిపిస్తుందన్నారు. కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ నారా లోకేష్ పిలుపు నిచ్చిన కాంతితో క్రాంతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని చంద్రబాబు త్వరలోనే జైలు నుండి విడుదల కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, నాయకులు మామిడిశెట్టి ప్రసాద్, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, జంపన ధనరాజ్, బొక్క సూరిబాబు, చల్లబోయిన సుబ్బారావు, చల్లబోయిన గోవింద్, లంకి చిన్ని, విజ్జురోతు రాఘవులు, యలమంచిలి శ్రీనివాస్, నేదునూరి గంగాధర్, నల్లం గంగాధర్, దొంగ వెంకటేశ్వరరావు, రొంగల కృష్ణవేణి, ఉప్పలపాటి లక్ష్మి, ముత్యంవారితోటకు చెందిన మహిళలు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 09,అక్టోబరు 2023

## ఢిల్లీ పాదుషా 'పోంజీ' రాజకీయం

కశ్మీర్‌లో కాంగ్రెస్ పోటీ చేయరాదనే దుందుడుకు ప్రతిపాదన ఒకటి అప్పట్లో వచ్చింది. అదీ శక్తిమంతురాలైన నేతగా పేరుపొందిన ఇందిరాగాంధీ ముందుకు. ఆ సూచన చేసింది కశ్మీర్ కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు సయ్యద్ మీర్ కాశీం. 1983 తొలినాళ్లలో కాశీం ఇందిరతో కశ్మీర్ సమస్యపై వాదం వేసుకున్నారు. కశ్మీర్ వృద్ధ నేత షేక్ అబ్దుల్లా కన్ను మూశారు. ఈ నేపథ్యంలో వేర్పాటువాద ధోరణులను అరికట్టి, పాక్ అనుకూల శక్తులకు ముకుతాడు వేయాలంటే కశ్మీర్ లోయలో ఫరూక్ అబ్దుల్లాను బలపరచక తప్పదని ఆయన చెప్పారు. అవగాహన లేకనో, మరే ఇతర మరుగుపర్చిన కారణం వల్లనో కాశీం ఆ మాట అనలేదు. ఎందుకంటే కల్లోల కశ్మీర్‌కు అంతకుముందే కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఆయనకున్నది. కాంగ్రెస్ ఎన్నికల బరిలో ఉండటం వల్ల నేషనల్ కాన్ఫరెన్స్ బలహీనపడి భారత వ్యతిరేకులకు ఊతం లభిస్తుందని ఆయన ఉద్దేశం. ఇందిర–కాశీం వాగ్వాదం వారాల పాటు నడిచింది. ఇందిర అంతిమంగా ఆయన సూచనను కొట్టిపారేశారు. తాను కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నంతవరకు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనూ పార్టీని ఎన్నికల పోటీ నుంచి తప్పించే పనిని చేయలేనని, చేయబోనని నిక్కచ్చిగా సమాధానం ఇచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానం ఎంత ఘాటుగా ఉందనేది అలా ఉంచితే అది భారత దేశాన్ని నయానా భయానా పాలించాలనుకునే ఏ పార్టీకైనా వర్తించే అక్షర సత్యమే. పార్లమెంటు ఉభయసభల్లో కాంగ్రెస్‌కు బలమైన మెజారిటీ ఉంది. అలాగే దేశంలోని పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. అలాంటప్పుడు అంతటా మనమే ఉండాలన్న భావన ఆమెలో వేళ్లూనుకోవడంలో వింతేమీ లేదు. కొన్నాళ్ల తర్వాత అలీనోద్యమ శిఖరాగ్ర సభలో, ఆ తర్వాత కామన్వెల్త్ సభలో ప్రపంచ నేతలకు ఆతిథ్యం ఇవ్వబోతున్నారామె. అంతటి ఘనమైన నేపథ్యంలో దేశంలోని మూలమూలనా తమ పార్టీ అస్తిత్వంలో ఉండాలని, తమ రాజకీయ–సైద్ధాంతిక విశ్వాసాలను ప్రచారంలోకి తేవాలని ఆమె కోరుకోవడం సహజమే. పరిపాలనకు సహజంగా అనువైన పార్టీననే స్వీయభావన కాంగ్రెస్‌కు బలంగా ఉండేది. కేంద్రంలో, అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉండటం వల్ల ఆ పార్టీ నాయకత్వానికి చిన్నాచితకా పార్టీలను పోటీలో లేకుండా చేయడానికి, వాటిల్లోని నాయకులను ప్రలోభపెట్టి తన వైపు తిప్పుకొనేందుకూ అవసరమైన వనరులు అందుబాటులో ఉండేవి. సామ్రాజ్యంపై కేంద్రంలోని చక్రవర్తుల ప్రాబల్యానికి, రాష్ట్రాల రాజధానుల్లోని ప్రాంతీయ భాష, సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన మనోభావాలకు మధ్య అంతర్గతమైన ఉద్రిక్తత ఒకటి ఉండేది. అదే సమయంలో కేంద్రం దొరతనానికి, సమాఖ్య/ ప్రాంతీయ/ స్థానిక ఆకాంక్షలకు నడుమ సమతూకం పాటించడమే కేంద్ర ప్రభుత్వాలకు తప్పనిసరిగా అవసరమైన రాజనీతిజ్ఞతగానూ ఉండేది. ఇదంతా ఒకరోజు వ్యవహారం కాదు. నిరంతర ప్రక్రియ. ఎప్పుడూ పూర్తిగా పరిష్కారం కాదు. ఎప్పుడూ పూర్తిస్థాయిలో ఘనీభవించదు. ఢిల్లీ రాజకీయ నాయకత్వానికి జర్మన్లు 'ఫింగర్ స్పిట్జ్ ఎంగెర్ ఫ్యూహల్' అని పిలిచే తత్వం దండిగా అవసరం. వ్యూహకర్త తెలివైన అత్యుత్సాహాన్ని నివారించే, బుద్ధి కుశలతతో కూడిన నిర్ణయ సాధన సామర్థ్యం అని దాని అర్థం. యునైటెడ్ ఫ్రంట్, ఎన్డీయే, యూపీయే ఇలా ప్రయోగం ఏదైనా సరైన భాగస్వామ్య పరిభాష మీదే దాని మనుగడ ఆధారపడి ఉంటుంది. భాగస్వామ్యం పట్ల అంకితభావం, గౌరవం, కీర్తి, ప్రోత్సాహం, రాజకీయ లాభాల పంపిణీకి సరైన విధానం దానికి ముఖ్యమైన అవసరం. భాగస్వాములందరూ సంకీర్ణ ధర్మానికి కట్టుబడి ఉన్నంతవరకే సర్దుబాటు సాగుతుంది. ఏతావాతా నరేంద్ర మోదీ రంగం మీదికి వచ్చారు. ఆయన నాయకత్వంలో బీజేపీ 2014లో, 2019లో.. రెండుసార్లు లోక్‌సభలో మెజారిటీ సాధించింది. నిజానికి ఆ పార్టీకి భాగస్వాముల అవసరం లేకుండింది. కానీ అఖిలభారత స్థాయి గుంపుగా చూపించుకోవాల్సిన రాజకీయ ఎత్తుగడలో భాగంగా కొనసాగించారు. కానీ క్రమంగా, అనివార్యంగా అది 1983 నాటి ఇందిర మానసిక స్థితికి చేరుకోక తప్పలేదు. తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ వంటి చోట్ల కూడా పెత్తనం చేయాలని బీజేపీ కోరుకుంటున్నది. ప్రస్తుతం మోదీ బీజేపీ 2014కు ముందునుంచి కేంద్ర, సమాఖ్య విభాగాల మధ్య సహజీవనంతో కూడిన సర్దుబాటు సూత్రాలను పక్కనపెట్టాలని చూస్తున్నది. ఈ సూత్రాలను 2005లో జరిగిన జాతీయ సమగ్రతా మండలి సమావేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ చక్కగా ఇలా వివరించారు: ప్రాంతీయ, ఉప ప్రాంతీయ అస్తిత్వాలు ముందుకువస్తున్నాయి. 60 ఏండ్ల కిందట ఇది అనూహ్యమైన విషయం. మనది బహుళత్వ సమాజం, బహుళత్వ రాజకీయ వ్యవస్థ. ప్రాంతీయ, ఉప ప్రాంతీయ అస్తిత్వాలకు మన దేశంలో తగినంత వెసులుబాటు ఉన్నది. మన జాతీయతకు ఇవి ప్రతికూలమైనవి కావు. ఈ ప్రాంతీయ అస్తిత్వాల పునర్వికాసాన్ని మనమంతా ఆహ్వానించాలి. ఏకరూపత కన్నా సామరస్యంపై మనం దృష్టి ఎక్కువగా నిలపాలి. అదే సమయంలో ఈ స్థానిక అస్తిత్వాలు విచ్ఛిన్నవాదం వైపు, వేర్పాటువాదం వైపు వెళ్లకుండా మన వైవిధ్య భరితమైన బహుళత్వంలో సామరస్య పూర్వకంగా మమేకమయ్యేలా చూడాలి. ప్రస్తుత కాలంలో మోదీ గుంపు ఈ తరహా సర్దుబాటు సూత్రాలను జాతీయ బలహీనతగా, చేతకానితనంగా చూస్తున్నది. కానీ గుజరాతీ అస్తిత్వం పేరిట మోదీ దిగేందుకు కారణమైనది జాతీయతను నిర్వచించిన ఈ తరహా విజ్ఞత, సమతూక వైఖరులేననేది మరచిపోరాదు. మన్మోహన్‌సింగ్ వైఖరి కల్పించిన వెసులుబాటు అనేది లేకపోతే మోదీ చరిత్రలో కేవలం ఓ అథోజ్ఞాపికగా మాత్రమే మిగిలిపోయేవారు. అలాంటి విజ్ఞతను మోదీ బీజేపీ ఇప్పుడు పక్కనపెట్టింది. నాగపూర్ ప్రేరేపిత హిందీ, హిందూ, హిందూస్థాన్ అనే ఆధిపత్య ఏకీకరకణ విధానాన్ని అమలులోకి తేవాలని చూస్తున్నది. మోదీ వ్యక్తిత్వాన్ని చిలవలు పలవలుగా పెంచేసి ఆకాశానికి ఎత్తేశారు. భారతదేశ మహోన్నత నేతగా ప్రచారం చేసే తంతు ఎప్పటినుంచో అమలవుతున్నది. ఈ ఎదురులేని మోదీ ప్రచార పటాటోపంలో కులం, వర్గం, ప్రాంతం లేదా మతానికి చోటులేదు. ఎందుకంటే మోదీ ఆకర్షణీయతకు వాటితో నిమిత్తం లేదు. ఈ విధానంలోని అంతర్గత తర్కం ప్రకారం బీజేపీ ప్రతి గల్లీలో, బస్తీలో, పేటలో బీజేపీయేతర శక్తులను, మనోభావాలను తరిమికొట్టేందుకు దూకుడుగా దూసుకుపోవాలి. ఇంకా కొన్ని చిన్నాచితకా పార్టీలు బీజేపీతో అంటకాగాలని చూస్తుండటం అర్థమయ్యే విషయం కానప్పటికీ వాస్తవం. మోదీ బీజేపీతో పొత్తు పెట్టుకుంటే ఏదో లబ్ధి దొరుకుతుందని అవి నమ్ముతున్నాయి. తమ తమ ప్రాంతీయ లెక్కలు, ఒత్తిడుల కారణంగా చిరాగ్ పాశ్వాన్‌లు, దేవేగౌడలు మోదీ బీజేపీతో బేరసారాలాడి గట్టెక్కాలని చూస్తున్నాయి. బీజేపీ చాణక్యులు వ్యూహాత్మకంగా ఈ తరహా పొత్తులతో విపక్షాలకు చెందిన ఆ కాసిన్ని ఓట్లన్నా లాగేసుకున్నట్టు అవుతుందని అనుకోవడంలో తప్పు లేదు. పైగా మిత్రపక్షాలు ఎన్ని ఎక్కువుంటే అంతమంచిది. విశ్వగురు వెనకాల ఇంత సువిశాలమైన రాజకీయ అభిప్రాయాలు మోహరించాయని చెప్పుకొనేందుకు వీలుంటుంది. రాజకీయ విజ్ఞతకు, నైతికతకు జాతీయ ఎన్నికల సందర్భం అంత అనువైన సమయం కాదనేది నిజమే. సిగ్గూ ఎగ్గూ లేని అవకాశవాదాల, వాగాడంబరాలే ఈ సమయంలో రాజ్యమేలుతాయి.

# దుస్థితిలో ఆర్థిక వ్యవస్థ !

ప్రజల ఆదాయాలు తగ్గడం, ధరలు పెరుగుతుండడం, నిరుద్యోగం పెరుగుతుండడం, తయారీ రంగ వృద్ధిలో క్షీణత... ఇవన్నీ కలిసి ఉధృతమవుతున్న ఆర్థిక దుస్థితిని ప్రతిబింబిస్తున్నాయి. ఆశ్రితుల ఆస్తుల వృద్ధికి ఆశ్రయం కల్పించడం ఆపి, దానికి బదులుగా ప్రభుత్వ వనరులను ప్రజా పెట్టుబడులకు ఉపయోగించి, ఎంతగానో అవసరమైన మౌలిక వసతులను నిర్మించాల్సిన అవసరం వుంది. దీనివల్ల ఉద్యోగాలు కల్పించబడతాయి. ఆర్థిక వ్యవస్థలో దేశీయ డిమాండ్ పెరుగుతుంది. అయితే, దేశ జాతీయ ఆస్తులను దోపిడీ చేయడం ద్వారా తమ లాభాలను గరిష్టంగా పెంచుకునేందుకు విదేశీ, దేశీయ పెట్టుబడులకు మోడీ ప్రభుత్వం విధేయత కనబరుస్తున్నందున, ఈ సంక్షోభం మరింత అధ్వాన్నంగా మారుతుంది. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రాజధాని న్యూ ఢిల్లీలో గత ఆదివారం లక్షల సంఖ్యలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రదర్శన జరిపారు. ఇంతటి బృహత్తరమైన ప్రజా ప్రదర్శనకు సంబంధించిన కవరేజీ... మన దేశాన్ని పట్టి పీడిస్తున్న తీవ్ర ఆర్థిక మాంద్యం ప్రతిబింబాన్ని... అస్పష్టంగా కేవలం ఒక సంఘటనగా వర్ణించడానికి మాత్రమే పరిమితమైంది. పాత పెన్షన్ పథకం ప్రకారం, ఒక ఉద్యోగి చివరిసారిగా తాను అందుకున్న జీతంలో 50 శాతాన్ని బోనస్‌గా అందుకుంటాడు. ఈ మొత్తం కూడా ప్రతి ఏడాదీ ద్రవ్యోల్బణానికి తగినట్లుగా సర్దుబాటు అవుతూ వుంటుంది. మరోవైపు కొత్త పెన్షన్ పథకంలో ఉద్యోగి అందుకునే పెన్షన్ పాత పెన్షన్ పథకం కింద వచ్చే మొత్తంలో సగానికి మించదు. 2004 తర్వాత సర్వీసులోకి ప్రవేశించిన వారందరూ కొత్త పెన్షన్ పథకానికి మాత్రమే అర్హులని చట్టం పేర్కొంటోంది. ఇరవయ్యేళ్ల తర్వాత వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలను ప్రభావితం చేసే సమస్యగా ఇది మారిందన్నది వాస్తవం. పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఆదాయాలతో భారతదేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న జీవన వ్యయ సంక్షోభాన్ని ఇది ప్రతిబింబిస్తోంది. మధ్య తరగతి వారికి కూడా జీవనోపాధులు మరింత దుర్భరంగా మారుతున్నాయి. కొత్త పెన్షన్ పథకాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినపుడు, పెన్షన్ అనేది కార్మికుడి హక్కు అని, అంతేకానీ ప్రభుత్వమిచ్చే నిరుద్యోగ భృతి కాదు అన్న సూత్రానికి కట్టుబడి సిపిఎం ఈ కొత్త పెన్షన్ పథకాన్ని వ్యతిరేకించింది. ఈ నాడు, ఆ వ్యతిరేకతకు గల కారణాలు ధృవీకరించబడుతున్నాయి. మన దేశ ప్రజానీకం వాస్తవిక ఆదాయాలు కృశించిపోతున్నాయి. దీంతో జీవనం మరింత దుర్భరంగా మారుతోంది. దేశ ఆర్థికారోగ్యం కూడా తీవ్రంగా ప్రభావితమవుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడంతో దేశీయ డిమాండ్ తక్కువవుతోంది. పెట్టుబడులు దెబ్బతింటున్నాయి. ఇటువంటి పెట్టుబడులతో తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ వుండడం లేదు. ఉత్పత్తి చేసింది వెంటనే అమ్ముడయ్యి లాభాలు వచ్చి, అభివృద్ధి నమోదైతేనే పెట్టుబడులు పెరుగుతాయి. డిమాండ్, పెట్టుబడులు లేనపుడు ఆర్థిక వృద్ధి కూడా



జరగదు. ఈ నాడు భారతదేశ ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న ప్రాథమిక సమస్య ఇది. మోడీ ప్రభుత్వ హయాంలో మతం–కార్పొరేట్ బంధం మరింత బలపడుతుండడంతో, దేశంలో ఉత్పత్తి అయ్యే సంపదలో ప్రధాన భాగం ఆశ్రితుల చేతుల్లో వుంటోంది. అదానీ వ్యవహారం ఇందుకు మంచి ఉదాహరణగా వుంది. మెజారిటీ ప్రజలను పణంగా పెట్టి కొద్ది మంది ఆశ్రితులను మరింత సుసంపన్నులను చేయడానికి దేశ సంపద మళ్లించబడుతోంది. మోడీ ప్రభుత్వం అనుసరించే ఆర్థిక విధానాలు రెండు భారత దేశాలను–సంపన్నులకు ప్రకాశంతమైన భారత దేశాన్ని, నిరుపేదలకు బాధలు పడుతున్న భారతాన్ని–సృష్టించే క్రమానికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. అయితే, భారతదేశం పుంజుకుంటోందని, జిడిపి దృష్ట్యా చూసినట్లైతే ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే దిశగా పయనిస్తోందంటూ మోడీ ప్రభుత్వం అవిశ్రాంతంగా చేస్తున్న ప్రచారం పేర్కొంటోంది. ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహిస్తారనే దానితో నిమిత్తం లేకుండా, ప్రస్తుత గణాంకాల ధోరణులను బట్టి చూసినట్లైతే, 2027లో భారత్ మూడవ స్థానంలో వుంటుంది. కానీ, తలసరి జిడిపి దృష్ట్యా భారత్ ఎక్కడ వుంటుందనేదే వాస్తవం. తలసరి జిడిపి దృష్ట్యా చూసినట్లైతే, ఈనాడు ప్రపంచంలో భారత్ ర్యాంక్ 142. కొత్తగా ఆవిర్భవిస్తున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను చూపెట్టేందుకు ఇటీవల జరిగిన జి–20 సదస్సును ఉపయోగించుకున్నారు. కానీ, మళ్ళీ వాస్తవాలు పరిశీలిస్తే అసలు సత్యం బోధపడుతుంది. జి–20 దేశాలన్నింటిలోకి అత్యంత తక్కువ తలసరి జిడిపి భారత్‌దే. అలాగే మానవ వనరుల అభివృద్ధిలో కూడా దిగువ స్థానంలోనే వుంది. దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత తక్కువ కార్మిక ప్రాతినిధ్యం రేటు వున్న రికార్డు కూడా మనదే. అంటే అత్యంత ఎక్కువగా నిరుద్యోగ సమస్య నెలకొందన్నమాట. దీనివల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతోంది, ఫలితంగా, స్థూల ఆర్థిక వ్యవస్థ ప్రభావితమవుతోంది. గతేడాది కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ పెట్టుబడులు వచ్చే కొత్త ప్రతిపాదనలు 72.5 శాతం క్షీణించగా, ప్రైవేటు పెట్టుబడులు 79.2 శాతం తగ్గాయి. 'మేక్ ఇన్ ఇండియా' పదేళ్ల ఘన విజయంపై పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అసలు ఇందులో నిజం ఏమిటి? 2013–14 నుండి తయారీ రంగం వృద్ధి సగటున 5.9 శాతం వుంది. పెట్టుకున్న లక్ష్యం మాత్రం 12–14 శాతంగా వుంది. కానీ ఈ లక్ష్యాన్ని సాధించలేదు. జిడిపిలో తయారీ రంగం వాటా 25 శాతం వుండాలని లక్ష్యంగా పెట్టుకోగా 16.4 శాతం దగ్గరే స్తంభించిపోయింది. 2011–12, 2021–22 మధ్య కాలంలో తయారీ రంగంలో ఉద్యోగాలు 12.6 శాతం నుండి 11.6 శాతానికి క్షీణించాయి. ఒబిసిలకు విశ్వకర్మ ప్రాజెక్టులను ఎర్ర కోట నుండి ప్రధాని మోడీ ఎంతో ఆర్భాటంగా ప్రకటించారు. నైపుణ్యాలు కలిగిన కళాకారులకు రూ.13 వేల నుండి రూ.15 వేల కోట్లు ఖర్చు పెడతామని చెప్పారు. అయితే, పార్లమెంట్‌లో ప్రకటించింది చూసినట్లైతే, రాబోయే ఐదేళ్ల కాలంలో రూ.13 వేల కోట్ల రుణాల ప్యాకేజీని ఐదు శాతం వడ్డీతో పంపిణీ చేస్తామని ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లో దుస్థితి కూడా పెరుగుతోంది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) డిమాండ్ గతేడాది కాలంలో 16.3 శాతం పెరిగింది. 2019–20 నుండి చూసినట్లైతే ఒక్కసారిగా 29.4 శాతం పెరిగింది. ఇది, మనుగడ కోసం ప్రజలు పడుతున్న దుస్థితి స్థాయిని తెలియచేస్తోంది. వాస్తవిక వేతనాలు ప్రతికూల అభివృద్ధిని నమోదు చేశాయని 2022–23 సంవత్సరానికి ఆర్థిక సర్వే పేర్కొంది. ఆర్థిక కార్యకలాపాలు క్షీణించాయన్నది వీటన్నింటి ఫలితంగా వుంది. దుస్తులు, సముద్ర ఉత్పత్తులు, ప్లాస్టిక్‌లు, రత్నాలు, ఆభరణాలు వంటి కార్మిక శ్రమ ఎక్కువ వుండే ఎగుమతులు క్షీణించడంలో ఇది కనిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో భారత్ వాటా బాగా తగ్గుతోంది. అంటే ఈ రంగాల్లో దేశీయ ఉపాధి కూడా బాగా తగ్గుతోందనే అర్థం. ఫలితంగా ఆగస్టులో నిరుద్యోగం రేటు 8.1 శాతంగా వుంది. 2022లో యువత (15–24 సంవత్సరాలు) లో నిరుద్యోగం 23.22 శాతంగా వుంది. పట్టభద్రుల్లో ఇది ఏకంగా 42 శాతంగా వుంది. 2023 ఆగస్టులో దాదాపు 2 కోట్ల కుటుంబాలు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కింద పని కావాలని డిమాండ్ చేశాయి. భారతదేశ ప్రజల డివిడెండ్‌ను మోడీ ప్రేరేపించిన విధ్వంసం ఇది. ఉపాధి తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయి. గత కొన్నేళ్ళుగా ఆర్‌బిఐ పెట్టిన పరిమితి 6 శాతాన్ని ద్రవ్యోల్బణం అధిగమిస్తూనే వుంది. అంతకన్నా అధ్వాన్నమేంటంటే, ఆహార పదార్థాలు, నిత్యావసరాల ధరలు పెరుగుతుండడంతో ఈ ద్రవ్యోల్బణం ఇంకా పెరుగుతోంది. జిడిపి శాతంగా కుటుంబాల ఆర్థిక ఆస్తులు క్షీణించడమే ఈ మొత్తం సంక్షోభానికి ప్రధాన కారణంగా వుంది. 2020–21లో 15.4 శాతంగా వున్న ఈ ఆస్తులు 2022–23లో 10.9 శాతానికి పడిపోయాయి. బతకడం కోసం ప్రజలు తమ కుటుంబ ఆస్తులుగా వచ్చిన వెండి, బంగారాలను అమ్ముకుంటున్నారు. కుటుంబాల నికర ఆర్థిక ఆస్తులు 11.5 శాతం నుండి 5.1 శాతానికి పడిపోయాయి. ప్రజల ఆదాయాలు తగ్గడం, ధరలు పెరుగుతుండడం, నిరుద్యోగం పెరుగుతుండడం, తయారీ రంగ వృద్ధిలో క్షీణత... ఇవన్నీ కలిసి ఉధృతమవుతున్న ఆర్థిక దుస్థితిని ప్రతిబింబిస్తున్నాయి. ఆశ్రితుల ఆస్తుల వృద్ధికి ఆశ్రయం కల్పించడం ఆపి, దానికి బదులుగా ప్రభుత్వ వనరులను ప్రజా పెట్టుబడులకు ఉపయోగించి, ఎంతగానో అవసరమైన మౌలిక వసతులను నిర్మించాల్సిన అవసరం వుంది. దీనివల్ల ఉద్యోగాలు కల్పించబడతాయి. ఆర్థిక వ్యవస్థలో దేశీయ డిమాండ్ పెరుగుతుంది. అయితే, దేశ జాతీయ ఆస్తులను దోపిడీ చేయడం ద్వారా తమ లాభాలను గరిష్టంగా పెంచుకునేందుకు విదేశీ, దేశీయ పెట్టుబడులకు మోడీ ప్రభుత్వం విధేయత కనబరుస్తున్నందున, ఈ సంక్షోభం మరింత అధ్వాన్నంగా మారుతుంది. భారతదేశ సంపదను ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ప్రజల సంక్షేమానికి పెట్టుబడిగా పెట్టేలా చూసేందుకు గాను ప్రభుత్వ అధికార పగ్గాలు బిజెపి చేతుల్లో వుండకుండా చూడడం ఎంతో ముఖ్యం.

# వ్యాఖ్యాన చక్రవర్తి మల్లినాథుడు

తన అసామాన్య ప్రతిభాపాటవాలతో తెలుగువారి, అందునా తెలంగాణ జాతి కీర్తిని ఆసేతుహిమాచల పరివ్యాప్తం చేసిన విద్వన్మణులలో అగ్రగణ్యుడు మహామహోపాధ్యాయ వ్యాఖ్యానచక్రవర్తి కోలాచల మల్లినాథసూరి. మహాకవి కాళిదాసు, భారవి, మాఘమహాకవి, శ్రీహర్షుడు, భట్టిమహాకవి వంటి ఉద్దండులు రచించిన మహాకావ్యాల మహౌన్నత్యాన్ని అర్థం చేసుకునేట్టు అనితరసామాన్యమైన వ్యాఖ్యాన పరంపరను అందించిన మల్లినాథ సూరి సంస్కృత వాఙ్మయంలో, వ్యాఖ్యాన రంగంలో చక్రవర్తిత్వ బిరుదాన్ని పొందిన ఏకైకపండితుడు. శాస్త్రాధ్యయనానికి, వేదాధ్యయనానికి, అవధానవిద్యకు, పౌరాణికవిద్యకు, ధర్మశాస్త్రబోధనకు ప్రాచీనకాలం నుం చే ప్రసిద్ధిగాంచిన తెలంగాణాలోని మెదక్ జిల్లా కోలాచలం (ప్రస్తుతం కుల్చారం)కు చెందిన మహాపురుషుడు. మల్లినాథసూరి అపార పాండిత్యానికి ముగ్ధుడైన రాచకొండ అధిపతి సర్వజ్ఞ సింగభూపాలుడు మహామహోపాధ్యాయ, వ్యాఖ్యాన చక్రవర్తి ఇత్యాది బిరుదులతో సత్కరించినట్టు శాసనాలు స్పష్టం చేస్తున్నాయి. మల్లినాథసూరి తాత పేరు కూడ మల్లినాథుడే. ఆ కాలంలోనే తన శతావధానాలతో కవిపండితులందరి మెప్పు పొందిన మహాకవి ఆయన. కాకతీయవంశపు రాజైన వీరరుద్రుని చేత సన్మానింపబడిన మహామేధావి. కోలాచలాన్వయాబ్దిందుః మల్లినాథో మహాయశాః, శతావధానవిఖ్యాతో వీరరుద్రాభివర్షితః అని పదయోజనాకారుడైన వెంకట నా రాయణ పండితుడు ఆ విషయాన్ని స్పష్టం చేశాడు. 'ప్రతాపరుద్రీయం'కు రత్నాపణ వ్యా ఖ్యానం వ్రాసిన కుమారస్వామి తను వ్యాఖ్యా తృ సార్వభౌముడైన మల్లినాథసూరి తనయుణ్ణని అనేక సందర్భాల్లో తెలిపాడు. మల్లినాథుడు బాల్యంలో తనతండ్రి దగ్గరనే విద్యాభ్యాసం చేశాడని, ఆ తర్వాత అనుష్ఠానబలం తో శాస్త్రాలన్నీ వివిధగురువుల వద్ద అభ్యసించాడని పరిశోధకుల అభిప్రాయం. అంతవరకు అక్కడక్కడా కావ్యాలకు, శాస్త్రగ్రంథాలకు రాసిన వ్యాఖ్యానాల అసమగ్రతను, క్లిష్టతను, అన్వయ క్రమరాహిత్యాన్ని గ్రహించి మహాకవుల కావ్యాలకు అతుల్యమై న వ్యాఖ్యానాలను రచించాడు. పదచ్ఛేదః పదార్థోక్తిః విగ్రహో వాక్యయోజనా, ఆక్షేపశ్చ సమాధానం వ్యాఖ్యానం షడ్విధం మతమ్ అని వ్యాఖ్యానలక్షణం చెప్పబడినప్పటికీ అది వ్యాకరణశాస్త్రాన్ని దృష్టిలో పెట్టుకొని చెప్పబడిందే, అయితే దీన్నే ఆధారంగా తీసుకొని మహాకావ్యాలకు ఇతరశాస్త్రగ్రంథాలకు కూడ వ్యాఖ్యానం రచించి వ్యాఖ్యానానికి ఒక కొత్త రూపాన్ని లక్షణాన్ని నిరూపించిన సుధీమణి మల్లినాథసూరి. నా మూలం లిఖ్యతే కించిత్ నానపేక్షితముచ్యతే అని దృఢంగా చెప్పిన మొట్టమొదటి వ్యక్తి మల్లినాథసూరి. ఆయన వ్యాఖ్యానవల్లరిని మల్లెపూల గుబాళింపుతో పోల్చారు వి ద్వాంసులు. ఆయనే లేకపోతే ఎన్నో మహాకావ్యాలు నూరు ఆమడల దూరంలో ఉండిపొయ్యేవి అనడంలో ఏమాత్రం సందేహం లేదు. వ్యాఖ్యానాల్లో మల్లినాథుని పాండిత్యపు లోతును గమనించుటకు యత్నిస్తే ఎన్ని శాస్త్రాలలో ఆయనకు ఎంత దృఢమైన ప్రవే శం ఉందో మన ఊహకృూడ అందదనడం లో ఆశ్చర్యం లేదు. వేదాలు, బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు, ఉపనిషత్తులు, స్మృతులు, సం పూర్ణ వ్యాకరణశాస్త్రం, తర్కం, పూర్వమీమాంస, వేదాంతం, అర్థశాస్త్రం, కామశాస్త్రం, ఆయుర్వేదం, జ్యోతిశ్శాస్త్రం,అశ్వ, గజ, రత్నా ది శాస్త్రాలు, శకునశాస్త్రం, సాముద్రికశాస్త్రం, మంత్రశాస్త్రం, నాట్యశాస్త్రం ఇత్యాదుల విశేషాలన్ని సందర్భోచితంగా తన వ్యాఖ్యానాల్లో చూపెట్టిన వ్యక్తి కేవలం మల్లినాథపండితుడే. అమరకోశం, మేదినీకోశం, వైజయంతీకోశం, నానార్థరత్నమాల, విశ్వకోశం, ద్విరుక్తకోశం, యాదవ నిఘంటువు ఇత్యాది అనేకనిఘంటువుల ప్రామాణ్యాన్ని అవసరమున్న చోట ల్లా ఉదాహరించిన మహామేధావి మల్లినాథసూరి. అంతేగాక అష్టాదశ పురాణాలలోని అంశాలనెన్నింటినో సందర్భోచితంగా ప్రమాణంగా చూపెట్టిన పురాణ విజ్ఞాన సర్వస్వం మల్లినాథుడు. వ్యాకరణ విషయకమైన సందే హం ఆయా కావ్యాల్లో తలెత్తినప్పుడు సాధారణంగా పండితులు అష్టాధ్యాయిని, వైయాకరణ సిద్ధాంత కౌముదిని మాత్రమే అనుసరించి పదప్రయోగంలో కానీ, ధాతుప్రయోగంలో కానీ మహాకవుల ప్రయోగాలను సమర్థించలేకపోవడం సాధారణమే, కాని మల్లినాథసూరి ఐంద్రం చాంద్రం కాశకృత్స్నం కౌమా రం శాకటాయనమ్, సారస్వతం చాపిశలం శాకలం పాణినీయకమ్ అనే నవవ్యాకరణాలతో పాటు సరస్వతీ కంఠాభరణం, జైనేంద్ర వ్యాకరణం, హైమ వ్యాకరణం వంటి గ్రంథా లు, కాశికా, పదమంజరీ, మహాభాష్యాది వ్యాఖ్యానాలను కూడ ఉదాహరిస్తూ మహాకవులందరిని, వారి కవితాధారను సమర్థించిన తీరు అద్భుతం. అందుకే కాశీకి వెళ్లి మల్లినాథుని వ్యాఖ్యాసహితంగా పంచమహాకావ్యా లు మేఘసందేశం, భట్టికావ్యం అభ్యసించిన వారిని మహావిద్వాంసునిగా తలచేవారు.

## పుణ్యపురుషుడు పుండరీకాక్షుడు



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి:ప్రాంతంలో విద్యావ్యాప్తికి విశేషంగా పాటుపడిన అన్నవరపు పుండరీకాక్షుడు చిరస్మరనీయుడు. 1913 లోనే బాలికా పాఠశాల స్థాపనకు 13 ఎకరాల స్థలాన్ని దానం చేశారు. ఆర్ట్స్ కళాశాల స్థాపనకు ఆయన ఏర్పరిచిన నిధి నుండి 50 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. పుండరీకాక్షుడు అభ్యుదయ భావాలు కల మానవతా మూర్తి.ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయం. పుండరీకాక్షుడి 175 వ జయంతి సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఏవీవీ ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్ డి చక్రపాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్ల్యూ జీకే మూర్తి అధ్యక్షత వహించారు .ఫోరమ్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు,పాఠశాల హెచ్ఎం ఎస్ వి ఆర్ ప్రసాద్,జనచైతన్య వేదిక అధ్యక్షుడు వి లక్ష్మణ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మినోషా ఇండియా లిమిటెడ్ లేజర్ ప్రింటర్ల స్మార్ట్ రేంజ్ ఆవిష్కరణ




విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: రికో ఉత్పత్తుల విశిష్ట భాగస్వామి అయిన మినోషా ఇండియా లిమిటెడ్, తరువాతి తరం లేజర్ ప్రింటర్‌ల అసాధారణ శ్రేణిని ఆవిష్కరించింది. ఈ సంచలనాత్మక ఉత్పత్తి శ్రేణి మోనో, కలర్ విభాగాలను కలిగి ఉంది. వీటిలో ప్రతి ఒక్కటి కూడా ఆఫీస్ ప్రింటింగ్‌లో విప్లవాత్మక మార్పులు చేయడానికి, ఉత్పాదకతను పెంచడానికి, అత్యుత్తమ నాణ్యతను అందించడానికి వీలుగా రూపొందించబడింది. ఈ వినూత్న ప్రింటర్‌లు సాంకేతికతలో గణనీయమైన పురోగతిని సూచిస్తాయి. అంతేగాకుండా మినోషా, రికో రెండింటికీ ప్రసిద్ధి చెందిన శ్రేష్ఠత, అభివృద్ధి స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి. ఆవిష్కరణ, బహుముఖ ప్రజ్ఞ, భద్రతపై ప్రత్యేక దృష్టితో, మినోషా ఇండియా లిమిటెడ్ భారతదేశం అంతటా వ్యాపార సంస్థల డైనమిక్ అవసరాలను తీర్చడానికి, అధిగమించడానికి రూపొందించబడిన ఆఫీస్ ప్రింటింగ్ సొల్యూషన్స్ కొత్త శకానికి నాంది పలుకుతోంది. అన్ని ప్రింటర్‌లు వై-ఫైతో పని చేసేలా ఉంటూ, విలువైన కస్టమర్‌లకు స్మార్ట్ పరికర కనెక్టర్, రిమోట్ పరికరాల నిర్వాహణకి, జాతీయస్థాయిలో సేవా భాగస్వాముల పటిష్ఠ నెట్‌వర్క్‌తో కూడిన అత్యుత్తమ ఆన్‌సైట్ సేవను అందిస్తాయి.

## ఎర్రగుంటపల్లి సమీపంలో మహిళపై పులి దాడి..



ప్రజా పాలన న్యూస్ .చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురు కుప్పం మండలం ఎర్రగుంటపల్లి సమీపంలో వల్ల శ్రీ లక్ష్మీ శ్రీనివాస స్టోన్ క్రషర్ లో పనిచేస్తున్న నెల్లూరుకు చెందిన వంట మనిషి పేరు.శైలజా ఈరోజు మధ్యాహ్నం క్వారీ సమీపంలో మహిళ కాలకృత్యాలు నిమిత్తం వెళ్ళగా అక్కడే ఉన్న పులి ఆమెపై ఒక్కసారిగా దాడికి ప్రయత్నించిందని అంతలోనే ఆ మహిళ కేకలు వేయడంతో చేతిలో కాళ్లపై స్వల్పంగా గాయాలు చేసి వెళ్లినట్లు అక్కడ స్థానికులు చెబుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ చిరుత చేతిలో పడి ప్రాణాలతో మహిళ బయటపడిందని తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఎర్రగుంటపల్లి సమీపంలో గల శ్రీ లక్ష్మీ శ్రీనివాస స్టోన్ క్రషర్ సమీపంలోనే అటవీ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి పులి సంచార ప్రాంతాలలో క్షుణ్ణంగా పరిశీలించి పులిని పట్టుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని ఆ ఊరి గ్రామస్తులు, ప్రజలు, వాహనాలపై వెళ్లేవాళ్లు కూడ ప్రార్థిస్తున్నారు.

## వైసిపి కార్యకర్తకు నివాళులర్పించిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి

**బాధిత కుటుంబానికి భరోసానిచ్చిన డిప్యూటీ సీఎం**




ప్రజాపాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి): గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు పంచాయతీ పెద్దతయ్యూరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త గిరి గుండెపోటుతో మరణించాడు.గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకుంది .ఈ సమాచారం అందుకున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం పార్టీ తరపు నుండి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఆయన వెంట డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం , మాజీ సర్పంచ్ విజయబాబు, సూరి రెడ్డి, గుణశేఖర్ నాయుడు, జిల్లా యువత అధ్యక్షులు మనీ, శివలింగం, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, చెంగల్రాయులు ,తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎస్ స్థానంలో ఓపిఎస్‌ను అమలు చేయాలి




గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వం సామాజిక బాధ్యతగా ఉద్యోగి పదవీ విరమణ అనంతరం పాత పెన్షన్ విధానాన్ని ను అమలు చేయాలని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన అన్ని రకాల వేలాది కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని ఏపిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం నగరపాలెంలోని ఏపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.వేళాంగణి రాజు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయ రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి 30 సం.లకు పైగా సర్వీస్ చేసి రిటైర్ అయితే సామాజిక భద్రత లేని జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయమని పోరాడితే GPSఅనే మరో కొత్త సమస్యను ప్రభుత్వం తీసుకొని రావడాన్ని APTF గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తక్షణమే పాత పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, ఆరు నెలలకు పైగా పెండింగ్లో ఉన్న ప్రావిడెంట్ ఫండ్, ఏపి జి యల్ ఐ లోన్స్, క్లైమ్స్, పెండింగ్ డి.ఏ ల బకాయిలు, CPS ఉద్యోగులకు క్యాష్ రూపంలో రావాల్సిన DA బకాయిలు, మెడికల్ బిల్స్ తదితర వేలాది కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న దాదాపు 3 వేల మంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని నాశనం చేస్తున్న 117 జి.ఓ ను రద్దు చేయాలని, 2008,1998 MTS వారిని రెగ్యులరైజ్చేయాలని, పంచాయతీ రాజ్, ప్రభుత్వ తదితర యాజమాన్యాలలోని అన్ని క్యాడర్లకు లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ చేయుటకు రాష్ట్రపతి ఉత్తర్వులు పొందే క్రమంలో ఉమ్మడి సర్వీస్ రూల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాలి. 2003 నోటిఫికేషన్ టీచర్స్, పోలీసులు, ఉద్యోగులకు OPS అమలు చేయాలి. 11వ PRC లోని అనేక కేడర్లలలో వున్న అసంబద్ధాలని తొలగించి, అరియర్స్ లను చెల్లించాలని, ప్రతి నెలా ఒకటవ తేదీన జీతాలు, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వీటి పరిష్కారం కోసం APTF ఆధ్వర్యంలో అక్టోబర్ 29న విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహిస్తున్నట్లు తెల్పారు.ఐఫియా జాతీయ చీఫ్ ప్యాట్రాన్ కె.సుబ్బారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం వలన నూతన సమస్యలు వస్తున్నాయని, వీటి స్థానంలో ప్రమాణాలు, శాస్త్రీయ , ప్రజాతంత్ర విద్యావిధానం తేవాలని మరియు దేశ వ్యాప్తంగా కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ ) ను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.నరసింహా రావు మాట్లాడుతూ మున్సిపల్ టీచర్స్ సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారం చేసి పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని, గురుకులాలు, మోడల్ స్కూల్స్, %ఖ+దీఎ% టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, అంతర్ జిల్లా మరియు అంతర్ రాష్ట్ర టీచర్స్ బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ కన్వీనర్ జె. విజయానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు జిల్లా గౌరవ అధ్యక్షులు యం.వి.ప్రసాద్,, పల్నాడు జిల్లా అధ్యక్షులు బి.సంపత్ బాబు,జిల్లా ఉపాధ్యక్షులు ఓ.నాగార్జున,, గణేష్, నగర ప్రదాన కార్యదర్శి జోజప్ప,జిల్లా ఉపాధ్యక్షులు పి.రమేష్, సీనియర్ నాయుకులు జి.సూర్య ప్రకాశరావు, వెూపిదేవి శివ శంకర రావు,యం.భాస్కర రావు శ్రీ కౌలాష్ నాథ్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ 29 న రాష్ట్ర స్థాయి ధర్నా లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# కులనిర్మూలన గ్రంథము - ఒక పరిశీలన

## తాతపూడి రవీంద్రనాథ్ టాగోర్

ఈరోజు ఒక సంచలనాత్మకమైన గ్రంథాన్ని మీ ముందుకు తెస్తున్నాను. 1936లో ప్రచురించబడిన ఈ పుస్తకం నాటి భారత దేశ సమాజంలో ఎంతగా ప్రకంపనలు రేపిందంటే సాక్షాత్తు మహాత్మా గాంధీ అంతటి ప్రజాధరణ కలిగిన నాయకుడు ఈ గ్రంథం పై తన అభిప్రాయాలు తన హరిజన్ పత్రికలో ప్రచురించవలసి వచ్చింది. ఆ గ్రంథం పేరే కుల నిర్మూలన 'Annihilation of Caste. ఈ గ్రంథ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనే విషయం తెల్సిందే. ఈ గ్రంథం రాయబడిన పరిస్థితుల గురించి అందులోని విషయాలను గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.హిందూ సంఘం నుండి కుల వ్యవస్థను నిర్మూలించే లక్ష్యంతో పని చేసే "జాత్ పాత్ తోడక్ మండల్" అనే సంస్థ 1936లో జరుప తలపెట్టిన తమ వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించి ప్రసంగించాలని అంబేద్కర్ గారిని ఆహ్వానించారు. మొదట తిరస్కరించినా తరువాత అంగీకరించిన అంబేద్కర్, లాహోర్లో జరగబోయే ఆ సభలో అధ్యక్ష ప్రసంగంగా తయారు చేసుకున్న వ్యాసమే ఈ గ్రంథం. అయితే అంబేద్కర్ గారు వెలిబుచ్చిన అభిప్రాయాలతో అంగీకారం కుదరని ఆహ్వాన సంఘం వారు ఆ సభను రద్దు చేసుకోవడం జరిగింది. కానీ చిన్నిపుస్తకంగా అచ్చువేయబడ్డ అంబేద్కర్ ప్రసంగపాఠమే ఈ "కుల నిర్మూలన" గ్రంథం. ఈ చిన్ని పుస్తకమే తరువాత కాలంలో బహుజన వాద సిద్ధాంతానికి ప్రామాణిక గ్రంథం అయింది అనడం అతిశయోక్తి కాదు. "ఎనయ్ లేషన్ ఆఫ్ క్యాస్ట్" పేరున ఇంగ్లీషులో వ్రాయబడ్డ ఈ పుస్తకం అన్ని భారతీయ భాషలలోకి తర్జుమా చేయబడింది. అనేక ప్రతులు అంటే కాపీలు అమ్ముడు పోయాయి, పోతున్నాయి. బాబాసాహెబ్ గారి సమయంలోనే మూడుసార్లు ముద్రించబడింది. బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి బాలితులను పాలకులుగా మార్చిన మాన్యశ్రీ కాన్షిరాం తాను ఈపుస్తకం ద్వారా ప్రభావితుడయ్యా నానని అనేక సందర్భాల్లో ప్రకటించిన విషయం గమనార్హం. 64 పేజీల ఈ గ్రంథాన్ని అంబేద్కర్ రచనలు ప్రసంగాలు మొదటి సంపటంలో రెండవ పుస్తకంగా పొందుపరిచారు విడిగా కూడా దొరుకుతుంది. ఈ పుస్తకం చదవడం మొదలుపెడితే బాబాసాహెబ్ అంబేద్కర్ మనతో స్వయంగా మాట్లాడుతున్నట్టు ఉంటుంది. ఒక ప్రసంగంలాగాకాక పరిశోధక వ్యాసం లా ఉంటుంది. ఈ గ్రంథం గురించి క్లుప్తంగా చెప్పుకోవాలంటేభారత సమాజంపై బ్రాహ్మణ భావజాలం యొక్క ప్రభావం ఆధిక్యత ఆ ఆధిపత్యం నిలుపుకోవడానికి వేళ్ళూనుకున్న వర్ణవ్యవస్థల పరిణామ క్రమాన్ని శాస్త్రీయంగా చర్చిస్తారు బాబాసాహెబ్. వర్ణ వ్యవస్థ నుంచి పుట్టుకొచ్చిన కులం వ్యవస్థ తద్వారా కుల వివక్ష హిందూ సమాజాన్ని ఎలా విచ్ఛిన్నం చేసిందో సవివరంగా వ్రాశారు. ఆ కాలంలో గుజరాత్ లో జరిగిన సంఘటనలు కుండలకు బదులు బిందెలు వాడినందుకు శూద్ర స్త్రీల పైన, భోజనంలో నెయ్యి వడ్డించినందుకు అస్పృశ్యుల పైన జరిగిన అమానుష దాడులను ఆకృత్యాలను వివరించారు.ఒక వర్గం ప్రజలను అణగద్రొక్కి ఉంచే అధికారం వేరొక వర్గానికి లేదని నినదించారు. రాజకీయవిప్లవాలకు, మతవిప్లవాలకు గల పరస్పర సంబంధాలను విపులీకరిస్తారు. కులవ్యవస్థ అనేది శ్రమవిభజన మాత్రమే కాదు, శ్రామికుల విభజన కూడా అంటారు.దేశంలో ఏ దిక్కుకు తిరిగినా దారికి అడ్డంగా నిలబడే పెనుభూతం కులం. ఈభూతాన్ని చంపి పారేయందే రాజకీయ ఆర్థిక సంస్కరణలు సాధ్యం కావని నొక్కి వక్కాణిస్తారు.అసలు "హిందూ" అనే పదమే విదేశీ పదమని అది మహమ్మదీయులు పెట్టిన పేరని చెప్పింది ఈ పుస్తకంలోనే. చాతుర్వర్ణ వ్యవస్థ సవర్ణ స్త్రీలకు కూడా సముచిత స్థానం ఇవ్వకుండా అణచివేసిందని పురోహితులుగా సైనికులుగా స్త్రీలను అనుమతించని విషయం సభ్య సమాజం ముందు చర్చకు పెట్టారు.హిందువులలోని కులాలు హైందవ్యాత్రులలోని శాఖలు ఒకటే అనే భ్రమలో నుంచి హిందువులు బయటపడాలని హితవు పలికారు.కులం పునాదుల మీద ఒక జాతిని గాని నీతిని గాని నిర్మించలేమని ప్రకటించింది కూడా ఈ పుస్తకంలోనే.కేవలం సమస్యను ఎత్తిచూపటమే కాకుండా కుల నిర్మూలన మాత్రమే సమస్యకు సరైన పరిష్కారమని ప్రతిపాదించారు. కుల వ్యవస్థను రద్దు చేయడానికి సరైన మందు వర్ణాంతర వివాహాలేనని సూచించారు. కుల నిర్మూలన జరగాలంటే పోరాటం చేయవలసింది వ్యక్తులతో కాదు, అట్టి కులవ్యవస్థతో కూడిన మతాన్ని వాళ్లకు బోధిస్తున్న శాస్త్రాలను ఎదుర్కోవాలని శాస్త్రాలపట్ల, వాటి పవిత్రతలపట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని తొలగించాలని పిలుపునిస్తారు. ప్రాచీన జీవన నిబంధనలు రద్దు కావాలని మత సంస్కరణలు జరగాలని మత సంస్కరణకు కావలసిన ముఖ్యమైన అంశాలను సూచించారు.అందులో ముఖ్యంగా పూజారి వ్యవస్థ వంశపరంగా ఒకకులానికే పరిమితం కాకుండా అర్హతల ఆధారంగా అన్ని కులాల వారికి అవకాశం కల్పించాలని కోరారు.అదేవిధంగా: హిందూ మతాన్ని భారతీయ వాతావరణాన్ని కలుషితం చేసిన కుల వ్యవస్థను కూకటివేళ్ళతో పీకి పారవేయ కలిగినప్పుడే హిందూ మతాన్ని రక్షించిన వారవుతారని కర్తవ్యం బోధిస్తారు. అంతేకాకుండా, చాలా మందికి తెలియని అనేక చారూ విషయాలు మన ముందుంచిన ఈ గ్రంథాన్ని అందరూ తప్పకుండా చదవాలని కోరుకుంటున్నాను

## యాక్సిడెంట్లో ప్రమాదానికి గురైన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు నిత్యావసర సరుకుల పంపిణీ



జయశాలి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ కడప డిస్టిక్ ఉమెన్స్ కమిటీ మరియు బద్వేల్ మండల AITCC ఉమెన్స్ కమిటీ వారు సంయుక్తముగా పెద్దిరాజు పల్లి గ్రామానికి చెందిన %+%. సుధాకర్ అను వ్యక్తికి ఆర్థిక సహాయం 12 వేల రూపాయలు మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఇటువంటి సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి ఏసుక్రీస్తు వారి ప్రేమ మరియు జయశాలి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జయశాలి శ్రీ పి.డి సుందర రావు గారు అని కమిటీ అధ్యక్షురాలు అయిన శ్రీమతి. విజయలక్ష్మి గారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో CBT జమ్మలమడుగు ప్రిన్సిపల్ రాజేంద్ర గారు బద్వేల్ ప్రిన్సిపల్ విద్యాసాగర్ ,సిబిటి బద్వేల్ వైస్ ప్రిన్సిపల్ సిద్దయ్య గారు మరియు బద్వేల్ మండల కమిటీ సభ్యులైన విజయరాణి, దొరసానమ్మ, మార్గరీట, గోపాలమ్మ ,పవిత్ర, వసంత గారు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు రావాలని మాతమ్మ కు పొంగళ్ళు పెట్టిన నారావారిపల్లి ఎస్సీ కాలనీ వాసులు



చంద్రగిరి, అక్టోబర్ 08 (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి మండలం నారావారిపల్లి ఎస్సీ కాలనీలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులు నిరసిస్తూ జైలు నుంచి త్వరగా బయట రావాలని కోరుకుంటూ కాలనీవాసులు మాతమ్మకు పొంగళ్ళు పెట్టారు. నారావారిపల్లె ఎస్సీ కాలనీ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు మాతమ్మ పొంగలితో వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాలనీలో ఉన్న మాతమ్మ గుడికి వచ్చి పొంగళ్ళు పెట్టుకుని చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటపడాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ మా నాయకుడు.... మాగ్రామ ముద్దు బిడ్డ నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి ప్రభుత్వం పెట్టిన కేసులు అన్ని తప్పుడు కేసులు అని అతను ఎటువంటి తప్పు చేయడని..... రాజకీయంగా ఏదురుకోలేకనే కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జనార్ధన్ ,లతీష్ ,నారా సుబ్రమణ్యం నాయుడు , గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు కోసం 70 ఏళ్ల పెద్దాయన పాదయాత్ర




పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి.): టీడీపీ అధినేత నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 70 ఏళ్ల పెద్దాయన చింతల నారాయణ రాజమండ్రికి పాదయాత్ర చేస్తున్నారు.నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం చిన్నదేవళాపురం నుంచి యాత్ర ప్రారంభించిన ఆయన ఆదివారం సాయంత్రం నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం చేరుకున్నారు.విషయం తెలుసుకున్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాదయాత్ర చేస్తున్న నారాయణను కలిసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా,15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా,28 ఏళ్లు పార్టీ అధ్యక్షుడిగా పని చేశారన్నారు.లక్షల కోట్ల రూపాయలకు బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు.అలాంటి ఆయన పై రూ.300 కోట్ల అవినీతి చేశాడని ఆరోపించడాన్ని ప్రజలు విశ్వసించడం లేదన్నారు.లక్షల కోట్ల ప్రభుత్వ ధనాన్ని దోచుకున్నవారు మాత్రం బయట ఉండి నీతులు చెపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నారాయణ మాట్లాడుతూ రాజమండ్రి వరకు పాదయాత్ర చేసి చంద్రబాబు కుటుంబానికి సంఘీభావం ప్రకటిస్తానన్నారు.ప్రతి ఒక్కరూ చంద్రబాబుకు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ఈ సందర్భంగా పలు గ్రామాలలో టీడీపీ కార్యకర్తలు,అభిమానులు నారాయణకు సంఘీభావం తెలిపారు.

## బాబుకు తోడుగా మేము సైతం అంటున్న పసుపు సైన్యం



జగ్గయ్యపేట అక్టోబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని మరి యు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక చోట్ల ఆయనను వి డిపించాలని తెదేపా కార్యకర్తలు నాయకులు రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు గత 30 రోజులుగా పలుచోట్ల ఈ దీక్షలు చేపట్టారు అదే క్రమంలో ఆదివా రం రోజు కూడా నిరాహార దీక్ష చేపట్టి ఆయనను విడి పించాలని కోరారుఆదివారం వత్సవాయి మండల తె లుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో మక్కపేట గ్రామ తెలుగుదేశం పార్టీ యు వ నాయకులు మల్లెల శివసారథ్యంలో మక్కపేట గ్రా మ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున దీక్ష చేపట్టారు. వీరికి ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ టిడిపి జాతీయ కోశాధికారి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నియోజ కవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ గారు,శ్రీరాం చిన్నబాబు వత్సవాయి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబులు కండు వాలు కప్పి దీక్షను ప్రారంభించారు.

## భూగర్భ జలాలు విషపూరితం



courts (1) PDF

Item No.03:-

BEFORE THE NATIONAL GREEN TRIBUNAL
SOUTHERN ZONE, CHENNAI

(Through Video Conference)

Original Application No.98 of 2023 (SZ)

IN THE MATTER OF:

Marothi Veeravenkata Ganeswararao ... Applicant(s)

Versus

The Chairman
APPCB
Vijayawada and Ors. ...Respondent(s)

Date of hearing: 08.09.2023.

CORAM:

HON'BLE Smt. JUSTICE PUSHPA SATHYANARAYANA, JUDICIAL MEMBER
HON'BLE Dr. SATYAGOPAL KORLAPATI, EXPERT MEMBER

For Applicant(s): Mr. S. Sai Sathya Jith represented M/s. P.V. Suresh, A. Augustin, Sasidharan, A. Prashanth and S. Gayathi Devi.

For Respondent(s): Mr. Basu represented Mrs. Madhuri Donti Reddy for R1 & R2. Mr. A.R. Takkar, Mr. Himani and Mr. Swaminathan for R3.

Page 1 of 2

గోకవరం ప్రజా పాలన అక్టోబర్ 8: గోకవరం మండలం గుమ్మల దొడ్డి గ్రామంలో %ఎ/ం% అస్సాగో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఇథైల్ ఆల్కహాల్ తయారీ పరిశ్రమ.ప్రతి 1రోజు 9 లక్షల(దాదాపు 200 లారీ ట్యాంకర్లు) కలుషిత జలాలను విడుదల చేయడం వల్ల 30 నుంచి 50 కిలోమీటర్ల రేడియస్ లో భూగర్భ జలాలు విషపూరితమవుతాయని.ప్రతి 2 రోజు 157 టన్నుల కార్బన్డయాక్సైడ్ తయారీ అనగా సుమారు పదివేల వంట గ్యాస్ సిలిండర్లు కార్బన్డయాక్సైడ్ తయారీ వల్ల ఆ ప్రాంతమంతా భయంకరమైన ప్రమాదంలో ఉంటుందని, అస్సాగో ఇథైల్ ఆల్కహాల్ పరిశ్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్. ఎన్జీటీ ఢిల్లీ మరియు చెన్నై లో ఫైల్ చేసిన కేసు మూడవ వాయిదా అక్టోబర్ 10 వ తారీఖున జరగనున్నట్లు జగ్గంపేట నియోజకవర్గం యావన్మంది ప్రజలకు సవినయంగా తెలియపరుస్తున్నాను.ఎన్. జి. టి. కోర్టు వాయిదా మరియు ఆర్డర్ ప్రతులను ప్రజలకు తెలియాలని జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరోతి శివ గణేష్ తెలిపారు..

## అంబటి లకుమయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వల్లభనేని వంశీ



గోకవరం ప్రజా పాలన సెప్టెంబర్ 8మండల కేంద్రమైన గోకవరంలో నవయుగ జిరాక్స్ యజమాని అంబటి జయబాబు తండ్రి అంబటి లకుమయ్య (82)స్వర్గస్తులైనారు. ఈయన బిఏ బిఈడి విద్యాభ్యాసం చేసి ప్రథమంగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. తదుపరి ఏపీ ట్రాన్స్ కో లో పర్సనల్ ఆఫీసర్ గా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదులో పనిచేశారు.తదుపరి ట్రాన్స్ఫర్ మీద రాజమండ్రి లో బాధ్యతలు స్వీకరించి పదవి విరమణ చేసినారు. అంబటి జయ బాబు తన తండ్రి మరణాన్ని తెలుసుకున్న తన బాల్య స్నేహితుడు కృష్ణాజిల్లా గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అంబటి లకుమయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఎమ్మెల్యే తో పలువురు నాయకులు పాల్గొన్నారు.అందులో భాగంగా గోకవరం మండలం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు,జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, వైయస్సార్సిపి సీనియర్ నాయకులు సుంకర రమణ, టిడిపి సీనియర్ నాయకులు పులపర్తి బుజ్జి పాల్గొన్నారు.

## జ్యోతుల చంటిబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దళిత నాయకులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం ఇర్రిపాక గ్రామంలో జగ్గంపేట గౌరవ శాసనసభ్యులు శ్రీ జ్యోతుల చంటి బాబు గారి జన్మదిన వేడుకలో శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం దళిత నాయకులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ దళిత ప్రజాశక్తి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మురారి రవికుమార్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు జుత్తుక నాగేశ్వరరావు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల రాజబాబు (రాజేష్) జాతీయ దళిత ఐక్య సమైక్య జిల్లా అధ్యక్షులు సాదే నరేంద్ర జై భీమ్ భారత్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ వల్లూరి సత్యానందం పాల్గొన్నారు.

## సుందరయ్య కాలనీలో సిపిఎం నుంచి సిపిఐ లోకి 50 కుటుంబాలు చేరిక

**బద్వేల్ పట్టణం సుందరయ్య కాలనీలో సిపిఎం నుంచి సిపిఐ లోకి 50 కుటుంబాలు చేరిక సిపిఐ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై సుందరయ్య కాలనీలో 50 కుటుంబాలు చేరిక**



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై బద్వేలు పట్టణంలోని సుందరయ్య కాలనీలో 50 కుటుంబాల వారు సిపిఐ లో చేరారు వారికి పార్టీ కండువాలు కప్పి జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరంతరం పేదల పక్షాన బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న సిపిఐ లోకి వామపక్ష పార్టీల నుంచి చేరడం శుభపరిణామం అని చేరిన వారందరూ సిపిఐ ప్రజాసంఘాలలో పనిచేయుచుకుంటామని తెలిపారు స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో అగ్రభాగాన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ అని భూమికోసం భుక్తి కోసం పెట్టి చాటి విముక్తి కోసం అలుపెరగని పోరాటాలు చేసి నేటికీ భూపోరాటాలు ఇళ్ల స్థలాల పోరాటాలు చేసి పేదలకు స్థలాలపై హక్కులను సాధిస్తున్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ప్రభుత్వాలు అని చెప్పుకుంటున్నాయి తప్ప ఏ ఒక్కటి చేసింది లేదని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుంటే ఆ ప్రభుత్వానికి జగన్ మోహన్ రెడ్డి మద్దతు తెలపడం సిగ్గుచేటు రాబోయే ఎన్నికల్లో ఈ రెండు ప్రభుత్వాలకు సమాధి కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు కృష్ణా జలాల వివాదం నడుస్తుంటే రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు.... సిపిఐ లో చేరిన వారిలో గంగయ్య అంకయ్య సుబ్బరాయుడు నాగయ్య మస్తాన్ రసూల్ వీరయ్య సుబ్బమ్మ,పుష్ప, ఉన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్ పట్టణ కార్యదర్శి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ పెంచలయ్య నాగేష్ సంజీవ్, నాయకులు మునిరత్నం బొడ్డు చిన్న సలోమి ఖాజాబీ మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడులో కవితోత్సవం..

**నరసరావుపేటలో ఘనంగా శ్రీ శ్రీ కళావేదిక జాతీయ శతాధిక కవి సమ్మేళనం**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలోని స్థానిక రామిరెడ్డి పేటలో రాధా సుందరం కళ్యాణ మండపంలో లిశ్రీ శ్రీ కళావేదికలి 21 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సాహిత్య సంస్థ మరియు %×ూా% గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య సంస్కృతిక సామాజిక సేవా సంస్థ వారి శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలో 124వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కవి సమ్మేళనం నిర్వహించి కవులందరిని ఒకే వేదిక మీదికి చేర్చడం ద్వారా సాహిత్య పరిఢవిల్లుతోందన్నారు. శ్రీ శ్రీ కళావేదిక నిరంతర సాహితీ యజ్ఞంలో భాగంగా కవులను , కళాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు.తొలుత తిలక్ విగ్రహానికి, శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం డాక్టర్ గోపిరెడ్డి శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పూర్వ సభ్యుడు, ప్రభుత్వ జాషువా అవార్డు గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారిని గజమాలతో ఘనంగా సత్కరించి అదేవిధంగా కవులను మరియు ప్రముఖులను ఘనంగా సత్కరించారు అనంతరం పల్నాడు జిల్లా అధ్యక్షురాలు శాంతి భాయ్ పాడిన పాటను సి.డిని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిట్టపల్లి రమేష్ , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా , బి.అర్ సుశీల్ కుమార్ , ఆంధ్ర ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి, పలువురు కవులు, పల్నాడు జిల్లా యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు మాలల పోరుగర్జన త్వరలో నిర్వహిస్తాం



పల్నాడు జిల్లా. మాచర్ల . అక్టోబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో త్వరలో పోరు గర్జన నిర్వహిస్తామని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ తెలిపారు. ఆదివారం మాచర్ల నియోజకవర్గం మాలల ఆత్మీయ సమావేశం ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ పాల్గొన్నారు.మాచర్ల పట్టణం స్థానిక పాతూరు అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గంలోని మాలలతో ఆత్మీయ సమావేశం చింతమళ్ళ శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ పాల్గొని మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ధన నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పల్నాడు అనగానే మొదటగా గుర్తొచ్చేది వేలాది మంది శత్రువులను ఒంటిచేత్తో మట్టి కరిపిచ్చిన మాల కన్నమ దాసు అలాంటి వ్యక్తి వారసులైన మాలలలో ఐక్యత లోపించుట చాలా బాధాకరమని ఐక్యతతో పెద్ద పోరాటాలకు పిలుపునివ్వచ్చని రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో గ్రామస్థాయిలో మాల మహానాడు కమిటీ ఏర్పాటు చేసి నూతనంగా ఏర్పాటైన పల్నాడు జిల్లాలో మాలల ఉనికి ఆయా రాజకీయ పార్టీలలో మాలల ప్రాధాన్యతపై భవిష్యత్తులో జిల్లా లో పల్నాడు మాలల పోరుగర్జన నిర్వహించనున్నట్లు నిరుద్యోగులుగా ఉన్న యువత చెడు వ్యసనాలకు దగ్గర అవకుండా గ్రామ గ్రామాన అంబేద్కర్ గారి ఆలోచన విధానంతో పనిచేయటానికి యువత ముందుకు రావాలని త్వరలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో జిల్లా ఆత్మీయ సమావేశం జరగనుందని ఈ సమావేశానికి మాచర్ల నియోజకవర్గంతో పాటు జిల్లాలోని మాలలు,ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు వేలాదిగా తరలిరావాలని డా గోదా జాన్ పాల్ పిలుపునిచ్చారు కార్యక్రమం అనంతరం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయ్ కి పూలమాలలు మరియు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సమావేశంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయ్, సోషల్ మీడియా పల్నాడు జిల్లా ఇన్చార్జి గోదాబాల, వినుకొండ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు, బొబ్బిలి చంద్రశేఖర రావు, దాసి మల్లికార్జునరావు, మరికంటి రవికుమార్, నాగేండ్ల వెంకటేశ్వర్లు,కొండా శ్రీనివాసరావు, దొడ్డ దుర్గారావు, జొన్నలగడ్డ శ్రీను, కొమ్ము విజయకుమార్, దొడ్డ వెంకటేశ్వర్లు, విజయపురి సౌత్ సాయి, సాతులూరి కృష్ణ, దొడ్డ సాంబశివరావు, దాసరి ముక్క0టేశ్వరరావు చింతమళ్ళ శ్రీనివాసరావు, నాగేండ్ల దశరథ రామ్, చిన్న చెన్నయ్య బుట్టి రాంబాబు,దొడ్డ చంద్రశేఖర రావు బుట్టి మారుతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు ...

## చంద్రబాబు అక్రమ కేసుల నుండి విడుదల అవ్వాలని గౌరీపట్నం మేరీ మాత ఆలయానికి మోకాళ్లపై ఎక్కిన గోకవరం తెదేపా నాయకులు



గోకవరం ప్రజా పాలన అక్టోబర్ 8: చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ , కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం తెదేపా నాయకులు వినూత్నమైన నిరసన కార్యక్రమం చేపట్టారు. గోకవరం గ్రామ ప్రధాన కార్యదర్శి గొన్నూరి లాజర్, యువ నాయకులు చీకట్ల సత్యానందం చంద్రబాబు అక్టోబర్ 9వ తేదీ సోమవారం విడుదల అవ్వాలని కోరుతూ గౌరీపట్నం నిర్మలగిరి మేరీ మాత పుణ్యక్షేత్రమునందు కొండపైకి మోకాళ్ళ మీద ఎక్కి ప్రార్ధనలు జరిపారు. అన్యాయంగా చంద్రబాబు ని అరెస్ట్ చేసిన ఎప్పటికైనా న్యాయమే జయిస్తుందని చంద్రబాబు దిగ్విజయంగా విడుదల పొందుతారని కడిగిన ఆణిముత్యముల తిరిగి వస్తారని మ్రొక్కు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఈది రత్నజ్యోతిఅశోక్, మండల తెలుగు యువత అధ్యక్షులు గుండా శివప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్తా చిట్టి బాబు, మండల రైతు అధ్యక్షులు చింతల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ వారి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం




కడప జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :కృష్ణా జలాలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేనవేషాలు ఆపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించాడు. బద్వేల్ పట్టణంలో అంబేద్కర్ భవనం జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై నీటి విషయంలో రాయలసీమకు అన్యాయం చేస్తున్నాయని, రాయలసీమకు ద్రోహం చేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు బిసి రమణ, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిముండ్లపాటి పిచ్చయ్య,బీసీ సంఘం నాయకులు గురుమూర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ పట్టణ కార్యదర్శి బాలు జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ కార్యవర్గ సభ్యుడు వి రమణ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, డిహెచ్పి నాయకులు మునిరత్నం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి: సిఐ హనీష్



నందిగామ అక్టోబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హనీష్ ఎస్సై, పండు దొర ఆదివారం పట్టణ పరిధిలోని పోలీస్ స్టేష న్ ఆవరణలో రౌడీ షీటర్ లను కౌన్సిలింగ్ ఇచ్చినారు, పట్టణంలోని రౌడీ షీటర్లందరినీ ప్రవర్తనలను మా ర్చుకొని సమాజంలో మంచివారుగా తనకోసం తన కుటుంబం కోసం మంచి వ్యక్తులుగా మారి ఏ విధమై నటువంటి గొడవలు లేకుండా ఎవరితో గొడవలు పెట్టుకోకుండా సత్ప్రవర్తన కలిగి మంచి నడవడిక ఏర్ప రచుకొని సమాజంలో మంచి వాళ్ళుగా మంచి ప్రవర్త న కలిగి ఉండాలని సి ఐ హనీష్ సూచించారు ఈ కా ర్యక్రమంలో ఎస్ఐ పండు దొర స్టేషన్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## 'కాంతితో క్రాంతి' నినాదంతో బాబు కోసం... కొవ్వొత్తుల ర్యాలీ



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి.): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో అరెస్ట్ కు నిరసనగా శనివారం స్థానిక ఎనిమిదో వార్డు నందు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్ బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ తీరుపై వీధిలైట్లు ఆపివేసి కొవ్వొత్తులను వెలిగించి నిరసన తెలుపుతున్నట్లు చెప్పారు సేవ్ ఏపీ సేవ్ డెమోక్రసీ మేము సైతం బాబు కోసం అంటూ నినాదాలు చేశారు. రిమాండ్ పేరుతో బాబును పలు వేధింపులు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమాయక ప్రజలను ఎరగా చేసుకొని సొమ్ము చేసుకోవాలని చూస్తే సహించేది లేదు



తిరుపతి జిల్లా, అక్టోబర్ 08, పాకాల (ప్రజాపాలన ప్రతినిధి): ఐసీసీ వన్డే క్రికెట్ ప్రపంచ కప్-2023 ప్రారంభమైన నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, అనతి కాలంలోనే ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా అమాయకులను ప్రేరేపించి మోసం చేయాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదని జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి బెట్టింగ్ రాయుళ్లను హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానిత ప్రాంతాలపై ఆకస్మిక దాడులు నిర్వహిస్తూ నిఘా పెంచడం జరిగిందన్నారు.తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చనే ఆశ చూపించి అమాయక ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. %ూూా% జూద చట్టం-1974(చట్ట సవరణ 2020) ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తిరుపతి జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు ప్రజలకు తెలిస్తే సదరు సమాచారాన్ని %ఙ×ూూా% 100 కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పి గారు విజ్ఞప్తి చేశారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసానిచ్చారు. తాను శ్రమించకుండా వచ్చే నగదు వెనుక అనేక కష్టాలు, నష్టాలు దాగి ఉంటాయని యువత గుర్తెరగాలని, అనవసరంగా కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తమ తల్లిదండ్రుల కోసం తమ ఆశయాల సాధన కోసం ఉన్నతంగా బ్రతకాలని ఆకాంక్షించారు. బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని అలాగే క్రికెట్ బెట్టింగ్ నిర్వహించాలని చూస్తే ఎంతటి వారినైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఈ జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి జిల్లా యువతకు సూచించారు.

## నేను మీవాడ్ని నిండు మనసుతో నన్ను ఆశీర్వదించండి



పల్నాడు జిల్లా. సత్తెనపల్ల .అక్టోబర్ 8 (ప్రజా పాలన ప్రతినిధి.): యువకుడ్ని..,విద్యావంతుడ్ని... స్థానికుడైనడ్నినైన. నేను మీ వాడ్ని...నిండు మనస్సు తో నన్ను ఆశీర్వదించండి...ఆదరించండి అంటూ జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ)పల్నాడు జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ గ్రామాల్లో పర్యటిస్తున్నాడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.. శనివారం రాత్రి పల్నాడు జిల్లా సత్తెనపల్ల మండలం గండ్లూరు, అబ్బూరు గ్రామాల్లో పర్యటించారు. ఏంటీ అన్న... ఎలా ఉన్నారు...? ఏంటీ అమ్మా ఎలా ఉన్నారు...? అంటూ ఇంటింటికి తిరుగుతూ ప్రజ్ఞ ఆప్యాయంగా పలకరించారు. పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన నాయకత్వాన్ని బలపరిచి గెపించాలని కరపత్రాలను అందజేశారు. గ్రామాల్లో మౌక సదుపాయాలు.. దీర్ఘకాక సమస్యలు, పిల్లల విద్యా, ఉపాధి తదితర విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జొన్నలగడ్డ విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా బహుజనులు, అగ్రవర్ణాల్లో పేదలు నేటికీ సమాజానికి దూరంగా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు అని చెప్పారు. వారికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం తీసుకొనిరావడానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి, మహాత్మ జ్యోతిబాపూలే ఆలోచనలు, కాన్షిరామ్ బాటలో నిరంతరం శ్రమిస్తున్న జడ శ్రవణ్ కుమార్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. సత్తెనపల్ల నియోజకవర్గం అణువణువు స్థానికుడైన నాకు తెలుసని ఈ ప్రాంతంలో సహజ వనరులు ప్రజలకు ఎలా ఉపయోగించాలనే విషయం పూర్తిస్థాయిలో అవగాహన ఉందని చెప్పారు. మొదటిసారిగా ఈ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం క్పంచారు..విద్యావంతుడైన నన్ను అసెంబ్లీకి పంపిస్తే మీ వాడ్ని అయిన నేను మన సమస్యలను అసెంబ్లీ వేదికగా చర్చిస్తానని పేర్కొన్నారు.. ఒక్క అవకాశం మీ బిడ్డకు ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, మహంకాళి వెంకటరావు, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు, జి.పవన్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ 26 రోజులుగా నిరా హార దీక్షలు



నందిగామ అక్టోబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు వి డుదల చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు నియో జకవర్గ వ్యాప్తంగా అనేకచోట్ల రిలే నిరాహార దీక్షలు చే పట్టారు అందులో భాగంగా నందిగామ పట్టణంలో గ త 26 రోజులుగా రిలే నిరాహార దీక్షలు మాజీ ఎమ్మె ల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో చేపట్టారు ఆది వారంవీరులపాడు మండలం గోకరాజు పల్లి,జ మ్మ వరం, బోడవాడ గ్రామ మహిళ,తెదేపా నేతలకు జన సేన తెదేపా నేతలు దండలను వేసి వారి దీక్షనుమాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రారంభింపజేసి వారి దీక్షకు సంఘీభావం తెలియజేశారు

## జగన్ రాజకీయ కుట్రలకు ప్రజా కోర్టులో శిక్ష తప్పదు



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : స్కిల్ ప్రాజెక్టులో... రూ.3,300 కోట్ల అవినీతి జరిగిందన్న వారే తర్వాత రూ.330 కోట్లు అవినీతి అని చెప్పారని, ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు బయట పెట్టలేక చివరకు పార్టీకి వచ్చిన విరాళాలపై పడ్డారని టిడిపి నేతలు జగన్ సర్కారుపై మండిపడ్డారు. మాజీ కేంద్రమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయము నందు స్కిల్ డెవలప్మెంట్ పై నిందలు వేయడమంటే... యువత భవితపై దాడి చేయడమే అనే అంశంపై రాష్ట్ర కమిటీ ముద్రించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో.. జగన్ ప్రభుత్వం 42 స్కిల్ సెంటర్లను సరిగా నిర్వహించి ఉంటే రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వచ్చి ఉండేవన్నారు. వివేకా హత్య, ప్రజా సమస్యలపై దృష్టి మళ్లించేందుకే చంద్రబాబు, లోకేశ్ లపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకు ఏడాదికి కనీసం రూ.25 లక్షల ఎంట్రీ ప్యాకేజీ తో ఉద్యోగాలు కల్పించడానికి "స్కిల్" డెవలప్మెంట్ పాలసీని అమలు చేస్తే జగన్ మాత్రం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలపై ధమనకాండ కు పాల్పడుతూ.."కిల్" డెవలప్మెంట్ చేశారని పేర్కొన్నారు. మూడు అంతర్జాతీయ సదస్సులు నిర్వహించి రూ.15.45 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి 32 లక్షల ఉద్యోగాలకు శ్రీకారం చుట్టిన ప్రగతి ప్రధాతను అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన చెందారు. చంద్రన్న తన హాయంలో ఐదేళ్లలో పారిశ్రామిక వృద్ధిరేటును 10.56 శాతమునకు తీసుకువస్తే.. జగన్ మాత్రం నాలుగేళ్లలో 3.26 శాతమునకు పడగొట్టి రాష్ట్రంలో పరిస్థితులను దిగజార్చారని దుయ్యపడ్డారు. పరిశ్రమల పేరుతో చంద్రబాబు ఐదేళ్లలో ఒక ఎకరమును కూడా స్వాధీనం చేసుకోలేదని జగన్ మాత్రం తన నాలుగేళ్ల పాలనలో.. 18 వేల ఎకరాలను స్వాధీనం చేసుకుని అన్యాక్రాంతమునకు పాల్పడ్డారని దుయ్యపడ్డారు. నియంత, ఆర్థిక ఉగ్రవాది అయిన జగన్ రెడ్డి రాజకీయ కుట్రలకు 2024 ఎన్నికల్లో ప్రజా కోర్టులో శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆం.ప్ర.రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, మల్కాపురం పురుషోత్తం రెడ్డి, రోజా అర్ఫ్ ఉసేని, దర్జీ మోషన్న పాల్గొన్నారు.

## పాదిరికుప్పం గ్రామస్తులకు రుణపడి ఉంటా: డిప్యూటీ సీఎం నారాయణస్వామి



చిత్తూరు జిల్లా ప్రజాపాలన ప్రతినిధి. గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటి నగరం మండలం పాధిరికుప్పం పంచాయతీలోని"గడప గడపకు మన ప్రభుత్వం"లి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి పాల్గొన్నారు..వైఎస్సార్సీపీ నాయకులు మరియు సచివాలయ ఉద్యోగులు మరియు వాలంటీర్లు,మరియు సంబంధిత అధికారులతో కలసి గడప గడపకు వెళ్లి వారికి ఈ ప్రభుత్వంలో అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను,వారు వారి కుటుంబాల వారిగా పొందిన లబ్ధిని సవివరంగా వివరించారు, పథకాల ద్వారా మరియు ఎన్నో సబ్సిడీ స్కీములు ద్వారా ప్రజలకు జగనన్న ఈ ప్రభుత్వంలో చేయాలనుకున్న మంచి ఆయన కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. అలాగే డిప్యూటీ సీఎం తనయ కృపా లక్ష్మి గారు ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు .జగనన్న ఇచ్చిన మాట కోసం ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎదుర్కొని ఈ పథకాలను అమలుపరిచారని తెలిపారు.. అనంతరం గ్రామస్తులు ఘనంగా గజమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ నాయుడు మండల కన్వీనర్ శేఖర్ రాజు సర్పంచ్ ధనంజయవర్మ శ్రీనివాసులు వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం గోపి వెంకటరత్నం సీనియర్ పార్టీ నాయకులు, పాధిరికుప్పం గ్రామస్తులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జన్మదినం పురస్కరించుకుని నిధులుండి ఆగిపోయిన ప్రజోపకర పనులు పూర్తి చేయండి: జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 8: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నియోజవర్గంలో నిధులుండి ఆగిపోయిన ప్రజోపాకర పనులు పుట్టినరోజు సందర్భంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ. తాళ్లూరు ఎత్తిపోతల పథకం సిఎస్ఆర్ నిధుల ద్వారా 22 లక్షల రూపాయలతో పనులు చేయించి ఆర్భాటంగా జిల్లా కలెక్టర్ తో ప్రారంభించిన వారం రోజులకే పైపులు పగిలిపోవడం జరిగిందని 31 వేల ఎకరాలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయని గత టిడిపి ప్రభుత్వంలో 52 కోట్ల రూపాయలతో ప్రతిపాదన పంపగా ప్రభుత్వం మారడంతో ఆగిపోయిందని మళ్లీ ఇప్పుడు 32 కోట్లు శాంక్షన్ చేయించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారని ఇప్పటికైనా తాళ్లూరు లిఫ్ట్ శాశ్వత పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గంలో నిధులుండి రోడ్లు అద్వాన పరిస్థితిలో ఉన్నాయని అందులో ముఖ్యంగా పెద్దాపురం నుండి కాట్రావులపల్లి, మల్లిశాల నుండి గోకవరం వరకు 14 కోట్ల రూపాయలు నిధులు శాంక్షన్ అవ్వగా ఎనిమిది కోట్ల రూపాయలు పనులు పూర్తయ్యాని ఇంకా ఆరు కోట్ల రూపాయలు పనులు పూర్తవ్వాలని రెండు కోట్ల యాభై లక్షలు కాంట్రాక్టర్ కు బిల్లు చెల్లించక ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయని అన్నారు. అదేవిధంగా గోకవరం దేవి చౌక్ దగ్గర గల రంపచోడవరం రోడ్డు బ్రిడ్జి మలుపులు లేకుండా నిదానంగా బ్రిడ్జ్ రోడ్డు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా రామవరం ఇర్రిపాక రోడ్డుకు 8.5 కోట్లు శాంక్షన్ అయితే 3.5 కోట్ల రూపాయల పనులు పూర్తయి అని ఇంకా ఐదు కోట్ల రూపాయలు పనులు ఉండగా కాంట్రాక్టు రద్దు చేయడంతో మళ్లీ ఇప్పుడు 3.5 కోట్లతో కొత్త శాంక్షన్ తీసుకున్నారని అన్నారు. ఈ రోడ్డు ఎమ్మెల్యేకి నాకు మరీ ముఖ్యంగా ప్రజలకు అత్యంత ఉపయోగపడే రోడ్డు అని దీనినైనా పూర్తి చేయలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. రాజుపాలెం, రామవరం రోడ్డుకు 30 కోట్ల రూపాయలు శాంక్షన్ తీసుకువచ్చి వీరవరంలో గొప్పగా శంకుస్థాపన చేయడం జరిగింది అని ఆ రోడ్డు కూడా మూడు సంవత్సరాలుగా పూర్తి చేయలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఎంతో ప్రతిష్టాత్మంగా 38 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇల్లు కట్టిస్తామని చెప్పిన ఈ ప్రభుత్వంలో ఎన్నిచోట్ల ఇళ్ల స్థలాలు లబ్ధిదారులకు అందించారో చెప్పాలని ఒక ఇర్రిపాక లోనే లేఔట్ వేశారు తప్ప లబ్ధిదారులకు వారి స్థలాలు ఇంకా చూపించలేదని జగ్గంపేటలో మాత్రం దళితుల యొక్క కోటి రూపాయలు విలువచేసే ఎకరం భూమిని 25 లక్షల కొనుగోలు చేసి ఆనాడు నేను ప్రతి దళితుడు రైతు అవ్వాలని 72 మందికి ఒక్కొక్కరికి అరఎకరం చొప్పున అందిస్తే ఈరోజు వారి భూములు తక్కువ ధరకే తీసుకుని వారిని నిరాశ్రయులు చేశారని నెహ్రూ అన్నారు. జన్మదినం పురస్కరించుకునీ అయిన నిధులుండి అసంతృప్తిగా ఉన్న ప్రజాపకర పనులు పూర్తి చేయాలని జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యేని కోరారు.

## వివాహేతర సంబంధం నేపథ్యంలో మిరియాల. శ్రీనివాసరావు దారుణ హత్య

కారంపూడి..అక్టోబర్08..ప్రజాపాలన... ప్రతినిధి :వివాహేతర సంబంధం కారణంగా కారంపూడి యానాది కాలనీలో ఒక వ్యక్తి దారుణంగా హత్యచేయబడ్డ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. కారంపూడి ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొల్లపల్లి మండలం జయంతిరామపురం గ్రామానికి చెందిన మిరియాల. శ్రీనివాసరావు (45) కారంపూడి యానాది కాలనీలో ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉంది. శుక్రవారం అర్ధరాత్రి 11:45 నిమిషాలకు ఆ మహిళను కలవటానికి శ్రీనివాసరావు యానాదికాలనీలో ఆమె ఇంటికి వెళ్లగా మహిళ చిన్న కుమారుడైన నాగుల్ మీరా శ్రీనివాసరావు పై దాడి చేసి కళ్ళతో చేతులతో కొట్టి గొంతు నులిమి హత్యచేసాడు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం అనంతరం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

## ఉచిత మెడికల్ క్యాంపు




చిత్తూరు జిల్లా ప్రజాపాలన ప్రతినిధి. గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరంలోని ఆంధ్రప్రదేశ్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కార్వేటి నగరం మండల కేంద్రంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది.... ఈ క్యాంపు నందు ప్రముఖ డాక్టర్ రేవంత్ రెడ్డి (న్యూరాలజిస్ట్).. మరియు ఇతర స్పెషలిస్ట్ డాక్టర్లు విచ్చేసి ప్రజలకి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వారితో పాటు కార్వేటినగరం సంఘ సేవకులు నడింపల్లి పురుషోత్తం రాజు, రిటైర్డ్ టీచర్ మోహన్ రెడ్డి, విజయకుమార్ పిళ్ళై, నాగేశ్వరరావు, రిటైర్డ్ హెచ్ఎం కే వెంకటరత్నం చంగమ్మ ఎస్బిఐ ఆర్ఎం వి సత్యనారాయణ సీఎంఒ బి హరి ప్రసాద్ మేనేజర్ ఆర్వి కృష్ణారావు దితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతుల చంటిబాబు జన్మదిన వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట శాసనసభ్యులు లిజ్యోతుల చంటిబాబులి జన్మదిన వేడుకలు వేద మంత్రాలతో కార్యకర్తల నడుమ వేడుకగా జరిగాయి. ఈ పుట్టినరోజు సందర్భంగా ఇర్రిపాకలో వారి స్వగృహంలో శాలువా మరియు పూలమాలలతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసిన లివై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, జె సి యస్ కాకినాడ జిల్లా కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ గారులి వారితో ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను,జగ్గంపేట మండల సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు,జగ్గంపేట నియోజవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ కొట్టు శివ రామకృష్ణ,నీలపల్లి అప్పారావు,దత్తి శ్రీనివాస్, పక్కుర్తి శివ,తదితరులు పాల్గొన్నారు.

## 12వ తేదీన కోడుమూరులో జరుగు బహుజన గర్జనను విజయవంతం చేయండి: బీఎస్పీ



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : కోడుమూరులో 12 వ తేదీ గురువారం బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు జై రాజ్ అధ్యక్షతన జరుగు బహుజన గర్జన సభ కి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి ,కోఆర్డినేటర్స్ ఆర్జే మల్లికల్ ,బాలయ్య , రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ , విచ్చేయుచున్నారు.బహుజన గర్జన సభను విజయవంతం చేసేందుకు ఏనుగుబాల గ్రామంలో కరపత్రాలు పంచుతూ గ్రామం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మిగనూరు అసెంబ్లీ అధ్యక్షులు ఆరకంటి నాగరాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బివిఎఫ్ కన్వీనర్ చంద్రశేఖర్ సెక్రెటరీ యాకోబు గ్రామ అధ్యక్షుడు మహేష్ నాగరాజ్ ఏబురాజ్ మలాక్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు 'కాంతితో క్రాంతి' కార్యక్రమంలో డాక్టర్ కడియాల



పల్నాడు జిల్లా నరసరావుపేట అక్టోబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి.): కడియాల హాస్పిటల్స్ ప్రాంగణం పల్నాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రాంతంలో కాంతితో క్రాంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు , డాక్టర్ కడియాల లలిత్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి కావాలని చంద్రబాబుపై కుట్రపల్లి తప్పుడు కేసులు బనాయి ఇచ్చి అరెస్టు చేశారని అన్నారు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబునారెస్ట్ చేసి మానసికంగా ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ కడియాల లలిత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉన్నారని అన్నారు రాష్ట్రంలో దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని నిరసన కార్యక్రమాలు చేపడితే కేసులు పెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారని అన్నారు. ప్రజలందరూ పోస్ట్ కార్డుల ద్వారా తమ మద్దతు తెలుపుతూ గవర్నర్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు.




## టెలివిజన్ ప్రీమియర్ కి రెడీ అయిన "బ్రో"




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటించిన మూవీ బ్రో ది అవతార్. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద డీసెంట్ వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా ఇప్పుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా బుల్లితెర ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయిపోయింది. ఈ చిత్రం యొక్క శాటిలైట్ హక్కులను ప్రముఖ టీవీ ఛానల్ అయిన జీ తెలుగు సొంతం చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే.అయితే అక్టోబర్ 15, 2023 న సాయంత్రం 6:00 గంటలకి జీ తెలుగు లో ఈ సినిమా ప్రసారం కానుంది. కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించారు. ఈ చిత్రం బుల్లితెర పై ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

## యుద్ధంలో హీరోయిన్ సేఫ్.. ముంబైలో ల్యాండ్



ఇజ్రాయెల్ యుద్ధంలో బాలీవుడ్ హీరోయిన్ నుస్రత్ భరూచా చిక్కుకుని పోయింది. ఆమె హైఫా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ కు హాజరయ్యేందుకు తన టీమ్ తో కలిసి ఇజ్రాయెల్ వెళ్ళింది. ఫిల్మ్ ఫెస్టివల్ లో పాల్గొని ఆనందించే లోపే.. సడెన్ గా ఇజ్రాయెల్ లో యుద్ధం మొదలు అయింది. దాంతో ఒక్కసారిగా ఇజ్రాయెల్ లో గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో సైట్ సీయింగ్ కు వెళ్లిన నుస్రత్ భరూచాకు ఆమె టీమ్ కు కమ్యూనికేషన్ కట్ అయిందని టాక్ నడుస్తుంది,దీంతో, ఒక్కసారిగా ఆందోళన చెందిన నుస్రత్ భరూచా టీమ్.. ఇజ్రాయెల్ లోని భారత రాయబార కార్యాలయాన్ని ఆశ్రయించి.. ఇండియా తిరిగి వెళ్లడానికి తమకు సహాయసహకారాలు అందించాలని కోరింది. వెంటనే ఎంబసీ అధికారులు కూడా చొరవ తీసుకున్నారు. నుస్రత్ భరుచాకు వారు తమ సహాయాన్ని అందించారు. ప్రస్తుతం ఆమె క్షేమంగా ఉంది. నుస్రత్ భరూచాను క్షేమంగా ఇండియా పంపించడం కోసం ఎంబసీ అధికారులు తగిన ఏర్పాట్లు కూడా చేశారు. ఆమె తాజాగా ముంబైలో కూడా ల్యాండ్ అయ్యారు.

## "టైగర్ 3" ట్రైలర్ పై సల్మాన్ కామెంట్స్..!




బాలీవుడ్ సినిమా దగ్గర నెక్స్ట్ బిగ్గెస్ట్ రిలీజ్ గా వస్తున్నా మోస్ట్ అవైటెడ్ చిత్రం "టైగర్ 3" కూడా ఒకటి. పైగా ఈ చిత్రం యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణం నుంచి స్పై యూనివర్స్ లో భాగంగా ఈ చిత్రం వస్తుండడంతో దీనిపై గట్టి హైప్ కూడా ఉంది. ఇక రీసెంట్ గా వచ్చిన టీజర్ సాలిడ్ రెస్పాన్స్ అందుకోగా నెక్స్ట్ అయితే మేకర్స్ అవైటెడ్ ట్రైలర్ ని ఈ అక్టోబర్ 16న విడుదల చేస్తున్నట్టుగా ఫిక్స్ చేశారు.మరి పాన్ ఇండియా వైడ్ గా రాబోతున్న సినిమా ఈ ట్రైలర్ పై హీరో బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ పలు ఆసక్తికర కామెంట్స్ చేసారు. అయితే సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ ఈ సినిమాని ఇండియన్ సినిమా దగ్గర నెవర్ బిఫోర్ గా ఉంటుంది అని అలాగే ఎన్నో ట్విస్ట్ లు అలాగే మలుపులు ఇందులో ఉంటాయని సల్మాన్ తెలిపాడు. అంతే కాకుండా ఈ ట్రైలర్ సహా సినిమా కూడా మీరు ఎవరూ ఊహించని లెవెల్లో ఉంటుందని అలాగే తనకి టైగర్ 3 స్టోరీ లైన్ చాలా ఎగ్జైట్ చేసింది అని ఈ సినిమా డెఫినెట్ గా అంచనాలు అందుకుంటుంది అని సాలిడ్ ప్రామిస్ ని అయితే ఆడియెన్స్ కి సల్మాన్ అందించాడు.

## హతవిధి.. పాట కూడా కాటేసింది..?



యువ హీరో కిరణ్ అబ్బవరం కి బ్యాడ్ టైం నడుస్తుంది. లాస్ట్ ఇయర్ వినరో భాగ్యము విష్ణు కథ హిట్ అవగా ఆ తర్వాత వరుస సినిమాలు ఫ్లాప్ అవుతున్నాయి. రీసెంట్ గా వచ్చిన రూల్స్ రంజన్ మీద చాలా హోప్స్ పెట్టుకున్న కిరణ్ అబ్బ వరం కి ఈ సినిమా కూడా షాక్ ఇచ్చింది. రత్నం కృష్ణ డైరెక్షన్ లో వచ్చిన ఈ ప్రేక్షకులను మెప్పిం చడంలో విఫలమైంది. రొటీన్ కథ పరమ రొటీన్ కథనంతో రూల్స్ రంజన్ ఆడియన్స్ పేషెన్సీ ని టెస్ట్ చేస్తుంది. ప్రచార చిత్రాలు సినిమా పై బజ్ పెంచగా సినిమాలోని సమ్మోహనుడా సాంగ్ హిట్ అయ్యింది. రిలీజ్ ముందు సినిమా లోని ఒక సాంగ్ రీల్స్ లో వైరల్ అయితే ఆ సినిమా ఉన్న సినిమాకు ఆ సాంగ్ వల్ల కొంత మైలేజ్ వస్తుంది. కానీ సమ్మోహనుడా సాంగ్ కూడా రూల్స్ రంజన్ ని కాపాడలేకపోయింది. సినిమాలోని ఆ సాంగ్ లో నేహా శెట్టి గ్లామర్ షో అదిరిపోయింది. అయితే సినిమా అంతా పరమ రొటీన్ గా నడుస్తున్న టైం లో కనీసం ఈ సాంగ్ అయినా రిఫ్రెష్మెంట్ ఇస్తుంది అనుకుంటే అది కూడా నీరసం తెప్పించింది. వీడియో సాంగ్ లో ఉన్నవే థియేటర్ లో ఉండటం వల్ల ఏదైతే సూపర్ హిట్ అనిపించిన సాంగ్ కాస్త తుస్సుమన్నది. ఇలా రూల్స్ రంజన్ విషయంలో చాలా మిస్ ఫైర్ అయ్యాయి. కంప్లీట్ ఎంటర్టైనర్ అంటూ వచ్చిన రూల్స్ రంజన్ సినిమా ఆడియన్స్ ని బలవంతంగా నవ్వించే ప్రయత్నం చేయించింది తప్ప కథ కథనాలు వాటికి తగిన ఎంటర్టైనింగ్ అందించలేకపోయింది.

## ప్రభాస్ - లోకేశ్ కాంబో.. ఇప్పట్లో కష్టమే..





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో లోకేశ్ కనగరాజ్ సినిమా ఉంటుందని గత కొంతకాలంగా సినీ వర్గాల్లో మాటలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఖైదీ, మాస్టర్, విక్రమ్ చిత్రాలతో వరుస విజయాలను అందుకున్న లోకేశ్ కనగరాజ్ .. ప్రస్తుతం లియో చిత్రంతో బిజీగా ఉన్నాడు. తాజాగా ఈ మూవీ ప్రమోషన్స్?లో ప్రభాస్?తో సినిమాపై హింట్ ఇచ్చాడు. అయితే ఈ మాట వినడానికి చాలా బాగుంది కానీ.. కార్యరూపం దాల్చుతుందా అంటే చాలా పెద్ద సమయమే పట్టేట్టు కనిపిస్తోంది. ఎందుకంటే కోలీవుడ్?లోనే కాదు ఇతర భాషల్లోనూ విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న లోకేశ్? కనగరాజ్.. లియో తర్వాత సూపర్ స్టార్ రజనీకాంత్?తో ఓ భారీ సినిమా చేస్తున్నాడు. త్వరలోనే ఇది సెట్స్‌పైకి వెళ్లనుంది. కనీసం ఐదు ఆరు నెలలు రజనీకాంత్ 171 స్క్రిప్ట్ కోసం పని చేసినా.. ఆ తర్వాత షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ ఇతర పనులు పూర్తయ్యేసరికి 2024 చివరి దశ వచ్చేస్తుంది. ఆ తర్వాత ఖైదీ 2, కమల్ హాసన్‌తో విక్రమ్ 2 చేయాలి. ఈ సినిమాలకు సంబంధించిన కథ ఉన్నప్పటికీ.. ఫుల్ వెర్షన్ ఇంకా డెవలప్ చేయాలట. ఇంకా రోలెక్స్ సోలో క్యారెక్టర్‌తో ఓ భారీ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నాడు లోకేశ్. ఇవన్నీ లోకేశ్ యునివర్స్ పేరుతో రానున్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ కంప్లీట్ అవ్వడానికి మరో నాలుగేళ్లు కనీసం పడుతుంది. ఈలోగా ప్రభాస్ లైన్?పై కూడా భారీగానే ఉంది. కల్కి 2, సలార్ 2, మారుతీతో సినిమా, సందీప్ వంగాతో స్పిరిట్ ఇలా పెద్దగానే ఉంది. ఇవన్నీ పూర్తి అవ్వడానికి కూడా చాలా సమయమే పడుతుంది. ఇంకా వీటి తర్వాత హను రాఘవపూడి పేరు కూడా వినిపిస్తోంది. కాబట్టి ఇవన్నీ లెక్కలేసుకుని చూసుకుంటే 2030 వరకు వెళ్లినా ఆశ్చర్యం లేదని చెప్పాలి. ఒకవేళా ఏదైనా అనూహ్య పరిణామం చోటు చేసుకుంటే తప్ప ప్రభాస్ – లోకేశ్ సినిమా మొదలు కావడం అసాధ్యం అని చెప్పాలి. కాబట్టి ఒకటి రెండు సంవత్సరాలలో వీరిద్దరి కాంబో ఉండకపోవచ్చు. చూడాలి మరి ఏం జరుగుతుందో...

## బిగ్ బాస్‌లో టైగర్ జోరు.. నాగ్‌తో ఇలా..



మాస్ మహారాజా రవితేజ, నుపూర్ సనన్ జంటగా నటించిన లేటెస్ట్ మూవీ టైగర్ నాగేశ్వరరావు. స్టువర్ట్‌పురం దొంగ టైగర్ నాగేశ్వరరావు జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ పై అభిషేక్ అగర్వాల్ నిర్మించారు. ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. దసరా కానుకగా అక్టోబర్ 20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గరపడుతుండటం వల్ల ప్రమోషన్స్‌లో జోరు పెట్టింది మూవీటీమ్. రవితేజ కూడా వరుస ఇంటర్వ్యూలు ఇవ్వడానికి రెడీ అయ్యారు. తాజాగా ప్రమోషన్స్‌లో భాగంగా మూవీటీమ్.. తెలుగు బిగ్గెస్ట్ రియాలిటీ షో బిగ్ బాస్ 7లోనూ సందడి చేయనుంది. ఈ షోకు సంబంధించిన ఫొటోస్ కూడా బయటకు వచ్చాయి. నేడు వీకెండ్ షో కావడం వల్ల సాయంత్రం ప్రసారం కానున్న షోలో రవితేజ అండ్ టీమ్.. నాగార్జునతో కలిసి బిగ్ బాస్ 7 స్టేజ్‌ను షేర్ చేసుకోనున్నారు. ఇప్పటికే షూట్ పూర్తైన ఈ సాలిడ్ ఎపిసోడ్‌లో టైగర్ నాగేశ్వరరావు స్టేజ్?పై ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్ కూడా చేశారట. అలాగే షూట్ గ్యాప్‌లో నాగ్‌తో కలిసి కూర్చొని ముచ్చట్లు కూడా బానే పెట్టారని తెలిసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పిక్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. అభిమానుల్ని బాగా ఆకట్టుకుంటున్నాయి. కాగా, వంశీ తెరకెక్కించిన ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. అలాగే సంజ్ఞా భాష( ఇండియన్ సైన్ లాంగ్వేజ్)లోనూ రిలీజ్ కాబోతుండటం విశేషం. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా.. . ఆర్.మది ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు. జీషూ సేన్ గుప్తా, రేణూ దేశాయ్, అనుపమ్ ఖేర్ తదితరులు సినిమాలో ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాతోనే రవితేజ బాలీవుడ్ అరంగేట్రం చేయనండటం విశేషం. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల అయిన పోస్టర్స్, టీజర్, ట్రైలర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.